


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162


ఐపీఎల్-2026 ఫైనల్లోకి దూసుకెళ్లిన ఆర్సీబీ..




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 141 | బుధవారం 27 - 05 -2026 | పేజీలు : 12 | No: KNL/3-77(D)/2026-2028 | వెల-3


## రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు



రాజమండ్రిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో టాలీవుడ్ నిర్మాతల సమావేశం

సింగిల్ స్క్రీన్ థియేటర్ల సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లిన నిర్మాతలు

విద్యుత్ ఛార్జీల రాయితీ, కొత్త ఫిలిం పాలసీ తీసుకురావాలని విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన పవన్.. మంత్రి కందుల దుర్గేష్‌కు తక్షణ ఆదేశాలు!

## మా కుమార్తె కేసులో న్యాయం చేయండి..



2017లో హత్యాచారానికి గురైన సుగాలి ప్రీతి

తమకు న్యాయం జరగలేదన్న ప్రీతి తల్లిదండ్రులు

కేసును పక్కన పెట్టేశారని ఆవేదన

అండగా ఉంటామని భరోసా ఇచ్చిన జగన్

# ఫామ్ టూ హోం!



వినియోగదారుల ఇంటికే కూరగాయలు, పండ్లు

వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై వ్యూహం

జూలై నాటికి మదనపల్లెలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌కు శంకుస్థాపన

3 కోట్లతో పులివెందులలో ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్

రాయలసీమలో అరటికి కోల్డ్ స్టోరేజీ సౌకర్యం

యాదవోలు వద్ద కోకో సిటీ ఏర్పాటుపై పరిశీలన

మత్స్యకారులకు 200 మెకనైజ్డ్ బోట్లకు నిధులు

కొత్త ఆక్వా కనెక్షన్లకూ విద్యుత్ సబ్సిడీ వర్తింపు

అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం

రైతులు పండించిన కూరగాయలు, పండ్ల ఉత్పత్తులను నేరుగా వినియోగదారుల ఇళ్లకు చేర్చేలా 'ఫార్మ్ టూ హోం' విధానం అమలుకు కార్యాచరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ల ద్వారా ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌తో పాటు తక్కువ వ్యయంతో ఇంటి వద్దకే చేర్చేలా ఈ కొత్త వ్యూహం ఉపయోగపడుతుందని తెలిపారు. మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ, అనుబంధ శాఖలు, ప్రాథమిక రంగంలోని ఆరు మిషన్లపై సీఎం సమీక్ష నిర్వహించారు.

# ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ఏపీ ఎడ్‌సెట్-2026 ఫలితాలు విడుదల

ఫలితాలను ప్రకటించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్

ఈ ఏడాది 99.30 శాతం ఉత్తీర్ణత నమోదు

పరీక్షకు హాజరైన 19,880 మందిలో 19,741 మంది అర్హత

అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్‌లోనూ ఫలితాలు అందుబాటులో



ఆంధ్రప్రదేశ్‌లో బీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీ ఎడ్‌సెట్)–2026 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం

# మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు..



కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంకు 12 ఏళ్లు పూర్తి

దేశవ్యాప్తంగా '22 విజయాలు' ప్రచారం చేసేందుకు బీజేపీ ప్రణాళిక

ఇది సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానంగా అభివర్ణించిన కమలదళం

'విధానాల పక్షవాతం' నుంచి దేశం బయటపడిందని కేంద్ర మంత్రుల వ్యాఖ్య

వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది అని స్పష్టీకరణ

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ పరివర్తనకు చిరునామాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభివర్ణించింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం సాధించిన '22 ముఖ్యమైన విజయాలను' ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## ఒడిశాలో ఘోర ప్రమాదం.. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగి ఆరుగురి దుర్మరణం

కలహండి జిల్లాలో విషాద ఘటన

ఒకరిని రక్షించే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన మిగతావారు

మృతుల్లో ఇంటి యజమాని, ఆయన కుమారుడు

బాధితులకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం



## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంగ్రెస్ మోసం.

తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్న రాంచందర్ రావు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని మండిపాటు

కాంగ్రెస్ ప్రభుత్వానికి మజ్లిస్ పార్టీయే ముఖ్యమని వ్యాఖ్య



## ప్రధాని మోదీకి తమిళనాడు సీఎం విజయ్ లేఖ..

కావేరీ నదిపై కొత్త వివాదం

కర్ణాటక డ్యామ్ ప్రతిపాదనకు తమిళనాడు వ్యతిరేకత

మేకేదాటు ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్

త్వరలోనే ఢిల్లీ వెళ్లనున్న సీఎం విజయ్

దిగువ రాష్ట్రాల అనుమతి తప్పనిసరని వ్యాఖ్య



కావేరీ నది నీటి పంపకాల వివాదం మళ్లీ రాజుకుంది. కర్ణాటక కొత్త డ్యామ్ పనులకు సిద్ధమవడంతో తమిళనాడు

## కొనసాగుతున్న అన్నాడీఎంకే కష్టాలు...

ఏఐఏడీఎంకేకు షాక్ ఇస్తూ అంబసముద్రం ఎమ్మెల్యే ఈసక్కి సుబ్బయ్య రాజీనామా

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీని వీడిన నాలుగో ఎమ్మెల్యే ఈయనే

ఆయన అధికార టీవీకే పార్టీలో చేరతారని జోరుగా ప్రచారం



# కర్ణాటక పీఠంపై ఉత్కంఠ..

## డీకే శివకుమార్ వైపు ప్రియాంక మొగ్గు?

ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం అత్యవసరంగా సమావేశం

సిద్ధరామయ్య వయస్సు, పాలనపై చర్చ జరిగినట్లు సమాచారం

72 గంటల్లో తుది నిర్ణయం వచ్చే అవకాశం

వొక్కలిగ సామాజిక వర్గం డీకేకు కలిసొచ్చే ఛాన్స్



కర్ణాటక కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు మళ్లీ జోరందుకున్నాయి. ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య స్థానంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలని అధిష్ఠానం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ఢిల్లీలో కీలక నేతల మధ్య సుదీర్ఘ చర్చలు నడుస్తున్నట్లు తెలుస్తోంది.

**ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతల హడావుడి** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌లు ఢిల్లీ చేరుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ వీరితో విడివిడిగా సమావేశమైనట్లు సమాచారం. 2028 ఎన్నికల లోపు ఇద్దరు నేతల మధ్య విభేదాలు పార్టీని

## ప్రధాని మోదీతో కేరళ నూతన సీఎం సతీశన్ తొలి భేటీ



రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సాయం కోరుతూ వినతిపత్రం

ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే తొలి సమావేశం

కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అమిత్ షాతోనూ భేటీకి ప్రణాళిక

కేంద్రంతో సత్సంబంధాల దిశగా యూడీఎఫ్ సర్కార్ తొలి అడుగు

కేరళ నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వి.డి. సతీశన్ నేడు ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఘన విజయం సాధించిన తర్వాత కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకునే దిశగా ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.ప్రధాని కార్యాలయంలో సుమారు 20 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరుతూ సీఎం సతీశన్.. ప్రధానికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే






**జగన్ మోహన్ రెడ్డి వి ముమ్మాటికి అరాచక, గొడ్డలి రాజకీయాలే: జగన్ అపరిచితుడిలా మాట్లాడుతున్నారు.**

**జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి ఆగ్రహం**

**నంద్యాల సిటీ బ్యూరో మే 26 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై తీవ్రస్థాయిలో ఖండించారు . జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికి గొడ్డలి పార్టీయేనని అన్నారు ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, గత వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు. "మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి ఏం చేశావ్ జగన్?" అని ఆయన ప్రశ్నించారు. వైకాపా పాలనలో ఎన్ని గ్రామాల్లో రాజకీయ హత్యలు జరిగాయో తమ వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, వాటిని నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని జగన్ కు బహిరంగ సవాల్ విసిరారు. జగన్ హయాంలో ఎంత మంది రౌడీ షీటర్లను పెంచి పోషించారో ప్రజలందరికీ తెలుసన్నారు. వైకాపా అరాచకాలను భరించలేకనే ప్రజలు గత ఎన్నికల్లో 151 స్థానాల నుండి 11 స్థానాలకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే 'ప్రజా వేదిక'ను కూలుస్తానని బహిరంగంగా ప్రకటించడంలోనే జగన్ లోని క్రూరత్వం బయటపడిందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మండిపడ్డారు. దేశంలో ప్రధానమంత్రికి కూడా లేని విధంగా ఇనుప కంచెల భద్రతను ఏర్పాటు చేసుకున్నారంటే, జగన్ ఎంతటి అభద్రతా భావంతో ఉన్నారో అర్థమవుతోందన్నారు. రాజా రెడ్డిలో ఉన్న క్రూర స్వభావాలన్నీ జగన్ కు వచ్చాయని, ఇప్పటికీ బెదిరించే ధోరణిలోనే మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగాన్ని తగ్గించడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం పరిశ్రమలను మరియు పెట్టుబడిదారులను బెదిరిస్తూ అడ్డుపడుతున్నారని ఆరోపించారు. 17 ఏళ్ల క్రితం రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదమని, గత ఐదేళ్ల మీ ప్రభుత్వంలో మీ సొంత కుటుంబంలో జరిగిన హత్యలపై ఎందుకు విచారణ జరిపించలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన జగన్ కు తమ పార్టీని విమర్శించే అర్హత లేదన్నారు. చివరకు పత్రికా ప్రతినిధులపై కూడా దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసిపి పార్టీ గొడ్డలి పార్టీ,జగన్ మోహన్ రెడ్డి అపరిచితుడే అని పేర్కొన్నారు.

నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ సొంత బాబాయిని చంపిన గొప్ప ఘనత జగన్ కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతానికి ఫ్యాక్షనిజం, అరాచకాలను పరిచయం చేసిన చరిత్ర జగన్ సొంత కుటుంబానిదన్నారు. జగన్ తీరు ఇలాగే ఉంటే రాబోయే ఎన్నికల్లో వైకాపాకు సింగిల్ డిజిట్ స్థానాలు కూడా రావని జోస్యం చెప్పారు. అలాగే, తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1,875 క్లస్టర్లలో 'మహానాడు' కార్యక్రమాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మరియు పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు టిడిపి ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మంచాలకట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ తో మరింత మెరుగ్గా పారిశుద్ధ్యం.

**కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.**



**తిరుపతి బ్యూరో చీఫ్ మే 26 నంది పత్రిక** ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ద్వారా నగరంలో మరింత మెరుగ్గా పారిశుద్ధ్యం చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మంగళవారం నగరంలోని సీతమ్మ మార్గం, జీవకోన, వినాయక నగర్ క్వార్టర్స్ లలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. వెంకట్ రెడ్డి కాలనీ, మాతమ్మ మాదిగ వాడ వద్ద పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది తో కలసి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించారు. ప్రధాన మంత్రి పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ సాధన దిశగా అందరూ కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా నగరంలోని కాలువల్లో, కుంటల్లో మురుగునీరు, చెత్త లేకుండా శుభ్రం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ తిరుపతి సాధన కొరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. కాలువల్లో, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయవద్దని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరుచేసి మా సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. ఎల్. ఆర్. ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. జనన గణన వేగంవంతం చేసి గడువు లోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, టిపిఓ మధు, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు అధికారులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల లో 27, 28 న మండల మినీ మహానాడుకు సన్నాహాలు:

**స్థలం పరిశీలిస్తున్న టిడిపి నేతలు:**



**శిరివెళ్ల:- (నంది పత్రిక):** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండల కేంద్రములో మినీ మహానాడు కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించేందుకు నిర్వహించేందుకు టిడిపి నేతలు సన్నాహాలు చేస్తున్నారు. మండల స్థాయి మినీ మహానాడు ఏర్పాటు కోసం నేడు సంత మార్కెట్, గుర్రప్ప హాస్పిటల్ తదితర ప్రదేశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ శిరివెళ్ల మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మండల క్లస్టర్ ఇంచార్జి యామ గుర్రప్ప,శిరివెళ్ల యూనిట్ ఇన్చార్జిలు సూర రామ , మిఠాయిగిరి రసూల్ తదితరులు పరిశీలించారు.మే 27,28 తేదీలలో భారీ ఎత్తున మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నందున కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భూమా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. మినీ మహానాడు ఏర్పాటు కోసం స్థల పరిశీలనలో పార్టీ కార్యకర్తలు బూత్ ఇన్చార్జీలు సైతం పాల్గొన్నారు.

# సిద్దేశ్వరం అలుగు ప్రజల గుండె చప్పుడు

**మే 31న నంద్యాలలో "సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన" 10వ వార్షికోత్సవ మహాసభ**

**మహాసభకు హాజరుకానున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గోపాలగౌడ తదితరులు**

**మహాసభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన రాయలసీమ సాగునీటి సాధన సమితి**




**నంద్యాల సిటీ బ్యూరో మే 26 ( నంది పత్రిక )** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, ప్రాంత సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 31న నంద్యాల శివారులోని చాబోలు మెట్ట సమీపంలోని "సూూ= కళ్యాణ మండపంలో "సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన" 10వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించనున్నట్లు సమితి నాయకులు ప్రకటించారు. సోమవారం నంద్యాలలోని సమితి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 2016 మే 31న జరిగిన సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన ఉద్యమానికి సంబంధించిన వీడియోను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూడ కృష్ణా, తుంగభద్ర నదులు రాయలసీమ గుండా ప్రవహిస్తూ వందలాది టీఎంసీల నీరు శ్రీశైలం దాటి దిగువకు వెళున్నప్పటికీ రాయలసీమ మాత్రం ఇప్పటికీ కరువుతో సహజీవనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమ సమగ్రాభివృద్ధి సిద్దేశ్వరం అలుగు నిర్మాణం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పాలకులు స్పందించకపోవడంతో వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి 2016 మే 31న ప్రజలే స్వయంగా శంకుస్థాపన నిర్వహించారని గుర్తుచేశారు. ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తూ సాగునీటి సమస్యలపై ప్రభుత్వంపై ప్రజాస్వామ్య ఒత్తిడి తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ నెల 31న నిర్వహించనున్న మహాసభకు మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గోపాలగౌడ, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్యులు వెంకటేష్ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరై తమ సందేశాలను వినిపించనున్నట్లు తెలిపారు. రాయలసీమ సాగునీటి సమస్యలు, ప్రాంత అభివృద్ధి, ప్రజల హక్కులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యవంతం చేసే ఈ మహాసభలో ప్రజలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన అనంతరం రాయలసీమ పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని, వారి దృష్టి అంతా అమరావతి, పోలవరం వంటి అంశాలపైనే కేంద్రీకృతమైందని విమర్శించారు. రాయలసీమ కరువు, వలసలు, సాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష పార్టీలు కూడా రాయలసీమ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలే చైతన్యవంతమై ప్రభుత్వాలను, రాజకీయ పార్టీలను నిలదీసి తమ హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాయలసీమ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్న రాయలసీమ సాగునీటి సాధన సమితికి ప్రజలు అండగా నిలవాలని కోరుతూ, ఈ నెల 31న నిర్వహించే మహాసభకు ప్రజలు, రైతులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర్ రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, బెక్కం రామసుబ్బారెడ్డి, న్యాయవాది అసదుల్లా, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, చిన్న రామకృష్ణారెడ్డి, జానో జాగో మహబూబ్ భాష, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ పర్వేజ్, పట్నం రాముడు, కృష్ణమోహన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం పీహెచ్‌సీపై ఆకస్మిక తనిఖీ..

## సీజనల్ వ్యాధుల నివారణపై అధికారుల ఆదేశాలు



**కాశినాయన మే 26 (నంది పత్రిక ):**కాశినాయన మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏంటమాలజీ) ఇ. హుస్సేనమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొండ్రాజుపల్లి, కె.ఎన్. కొట్టాలు, నరసాపురం తదితర గ్రామాలను సందర్శించి ఎన్‌వీబీడీసీపీ కార్యక్రమంలో భాగంగా దోమల లార్వాలు, బ్రీడింగ్ స్థలాలను గుర్తించి నమూనాలను సేకరించారు.అనాఫిలిస్, ఏడీస్, క్యూలెక్స్ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రతి శుక్రవారం "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి మలేరియా, డెంగ్యూ, చికున్‌గునియా, ఫైలేరియా, మెదడు వాపు జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జూన్ నుంచి నవంబర్ వరకు వర్షాకాలం కారణంగా ట్రాన్స్‌మిషన్ సీజన్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. జెడ్ఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన సిబ్బందితో కలిసి దోమల నమూనాలను సేకరించి కడప జెడ్ఎంఓ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యులు డా. ప్రశాంతి మాట్లాడుతూ జ్వరాల నివారణకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ టి. నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే, హౌస్ టు హౌస్ లార్వాల్, ఫీవర్ సర్వేలు నిర్వహించి అనుమానిత జ్వర కేసుల రక్త నమూనాలను వెంటనే ల్యాబ్‌కు పంపించాలని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ హుస్సేనమ్మ ల్యాబ్‌ను పరిశీలించి రక్త నమూనాలు, రికార్డులు, రిపోర్టులను తనిఖీ చేశారు. సమయానికి రక్త నమూనాలు పంపని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెడ్ఎంఓ కార్యాలయ సిబ్బంది శ్రీను, సుబ్బరామయ్య, స్థానిక ఆరోగ్య విస్తరణ అధికారి కె.వి. సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ హుస్సేనమ్మ, హెల్త్ సూపర్వైజర్ నిర్మల, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా జరుపుకుంటున్న బద్వేల్ మహానాడు

**నియోజకవర్గ అభివృద్ధి కోసం 500 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని తీర్మానం చేయాలి**

**అట్టహాసంగా జరుపుకుంటున్న మహానాడులో అభివృద్ధిపై చర్చ జరపాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్**

**బద్వేల్ మే 26నంది పత్రిక :** అధికార తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో పార్టీ సాధించిన ప్రగతి పై మహానాడులో అనేక తీర్మానాలు చేస్తారని అయితే పద్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధికి తొలి విడతలు 500 కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే విధంగా తీర్మానం చేసి ముఖ్యమంత్రి పోవాలని సిపిఐజిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు సోమవారం సిపిఐ బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యుల సమావేశం ఇమ్మానియేల్ అధ్యక్షతన స్థానిక జేవీ భవనం నందు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి అటకెక్కిందని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రాష్ట్రం అగ్నిగుండంలా మారుతున్న దరిమెల గ్రామీణ ప్రాంతాల్లో నీటి కష్టాలు తీవ్రమవుతున్నాయని సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తి తీర్చాలని పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని కానీ రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మంత్రం పాటిస్తున్నదని కేంద్రం నుండి చేస్తున్న అప్పులు కేవలం కొన్ని ప్రాంతాల అభివృద్ధికి మాత్రమే కేటాయిస్తున్నారని దీని కారణంగా ప్రాంతి యఅసమానతలు పెరుగుతాయి అన్ని నియోజకవర్గాలను ఒకే దూర దృష్టితో చూడాలన్నారు బద్వేల్ నియోజకవర్గం గ్రామీణ పేదలు రైతులు వ్యవసాయ కూలీలు అధికంగా ఉన్న ప్రాంతమని నియోజకవర్గ అభివృద్ధికి 500 కోట్లు కేటాయిస్తే పట్టణ సుందరీకరణ ప్రభుత్వ విద్యాసంస్థలు వస్తాయని గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు నీళ్లు సౌకర్యం పెరుగుతాయని అందుకే జరుగుతున్న మహానాడు వారి అంతర్గత కార్యక్రమం అయినప్పటికీ నియోజకవర్గ అభివృద్ధి పైన చర్చలు జరిపి పలు తీర్మానాలు చేసి నివేదికను ముఖ్యమంత్రిగా దృష్టి తీసుకుపోయి నిధులు రాబట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి పి బాలు ఏరియా సహాయ కార్యదర్శి పి.వి.రమణ కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ జాకోబ్ విజయమ్మ సునీల్ నాగేష్ సఫా ఫిరోజ్, షాహిదా, సలోమి, జివిల్ నరసింహ, శేషారెడ్డి,తదితరులు పాల్గొన్నారు



# డోన్‌లో ఘనంగా 'మహానాడు-2026' సమీక్షా సమావేశం





**చారిత్రాత్మక విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పిలుపు**

**కదంతొక్కిన తెలుగు తమ్ముళ్లు.. నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త ఉత్సాహం**

**నంది పత్రిక -డోన్** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వేదికగా నిర్వహించిన 'మహానాడు-2026 మహా పండుగ' సమీక్షా సమావేశం అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిసింది. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ముఖ్య నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రాబోయే మహానాడు కార్యక్రమాన్ని అపూర్వ విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా మూడు అంశాలపై దిశానిర్దేశం చేశారు: కలిసికట్టుగా కార్యాచరణ: గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ కలిసికట్టుగా పనిచేయాలి.ప్రజల భాగస్వామ్యం సోషల్ మీడియా: మహానాడులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడంతో పాటు, సోషల్ మీడియా వేదికగా పార్టీ సిద్ధాంతాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.రవాణా, వసతుల కల్పన: మహానాడుకు తరలివచ్చే కార్యకర్తలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, భోజన ఇతర వసతుల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. "మహానాడు అనేది కేవలం ఒక పార్టీ కార్యక్రమం మాత్రమే కాదు, అది తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక. ప్రతి కార్యకర్త దీనిని ఒక బాధ్యతగా భుజాన వేసుకోవాలి. గ్రామగ్రామానికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి. నాయకులందరూ పరస్పర సమన్వయంతో పనిచేసి, ఈ మహానాడును ఒక చారిత్రాత్మక విజయంగా నిలపాలి" అని పిలుపునిచ్చారు.

**కదంతొక్కిన కార్యకర్తలు.. కొత్త ఉత్సాహం!** ఎమ్మెల్యే కోట్ల పిలుపునకు పార్టీ శ్రేణుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. మహానాడు విజయవంతం కోసం తామంతా అహర్నిశలు శ్రమిస్తామని, సంపూర్ణ సహకారం అందిస్తామని నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా ముక్తకంఠంతో హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశం డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, బత్తుల రమేష్ రెడ్డి, ఫణి రాజ్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, శ్రీనివాసులు, హరికిషన్, శేష్ పని గౌడ్, కేశవయ్య గౌడ్, సుదర్శన్, కొంగనపల్లి మధు , ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేట కేసులో పరారీలో ఉన్న నిందితుడు అరెస్ట్.




**వెలుగోడు, మే 26 (నంది పత్రిక):** శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలో వన్యప్రాణుల సంరక్షణకు శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయి. వన్యప్రాణుల వేట కేసులో పరారీలో ఉన్న నిందితుడిని అధికారులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.శ్రీయుత డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్టు టైగర్, ఆత్మకూరు వారి ఆదేశాల మేరకు, ఓ ఆర్ నెం. 09/2025-26 కేసులో పరారీలో ఉన్న వేముల నాగేశ్వరావు, నివాసం సిద్దాపురం గ్రామం, నువు 25-05-2026 న ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని పర్యాటక శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ముద్దాయిని మంగళవారం 26-05-2026 న గౌరవ మెజిస్ట్రేట్, ఆత్మకూరు వారి ఎదుట హాజరుపరచగా, కోర్టు 15 రోజుల రిమాండ్ విధించినట్లు వెలుగోడు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.జెడ్.ఏ. తాహెర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా తీవ్రమైన నేరమని హెచ్చరిక. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా పనిచేస్తోందని, వేటగాళ్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎవరైనా వన్యప్రాణులు వేటాడినా, హాని కలిగించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# జనగణన నమోదు తప్పనిసరి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 26:** జనగణన విషయంలో వివరాలను నమోదు చేసుకోకపోతే భవిష్యత్తులో అన్ని రకాలుగా నష్టపోతారని బండి ఆత్మకూరు చార్జ్ సెన్సెస్ ఆఫీసర్, తాసిల్దార్ పద్మావతమ్మ హెచ్చరించారు. భారతదేశ జనాభా గణన ప్రక్రియ మే 30 వరకు కొనసాగుతుందని తాసిల్దార్ పేర్కొన్నారు. గణన విషయంలో ఎవరైనా నమోదు కాకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జనగణన దేశ అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరియు భవిషత్ ప్రణాళికల రూపం కల్పనకు ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ వివరాలను సరైన విధంగా అందించి జనగణన సిబ్బందికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణన 2011లో నిర్వహించిన సెన్సెస్ కంటే చాలా తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. 2011 తర్వాత 2021లో జరగాల్సిన సెన్సెస్ కరోనా కారణంగా ఆగిపోయింది. ఈ కారణంగా సెన్సెస్ నిర్వహించేందుకు నాలుగేళ్ల వ్యవధి పట్టింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న జనగణనకు వెళ్లిన ఎన్యూమరేటర్స్ కు చాలా ఇళ్లు తాళాలతో దర్శనమిస్తున్నాయి. జనగణనలో నమోదు కాకపోతే సంక్షేమ పథకాలు కూడా తగ్గిపోయే ప్రమాదం ఉంది. ఒకవేళ జనగణన సిబ్బంది మీ ఇంటికి రాకపోతే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 185 ని సంప్రదించి మీ వివరాలను నమోదు చేసుకోవాలని చార్జ్ సెన్సెస్ ఆఫీసర్ పద్మావతమ్మ విజ్ఞప్తి చేశారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి





**"యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ఎర్రముక్కపల్లె బ్రాంచి నూతన కార్యాలయ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వై ఎస్ ఆర్ కడప,బ్యూరో చీఫ్ మే 26 నంది పత్రిక** అన్ని రంగాల్లోఖాతాదారులకు విశిష్టమైన, మెరుగైన సేవలు అందిస్తున్న "యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" సేవలు జిల్లాలో మరింత విస్తృతం కావాలని.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. మంగళ వారం నగరంలోని రాజీవ్ మార్గ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ఎర్రముక్కపల్లె బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. వైవియూ విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, యూబీఐ రీజినల్ మేనేజర్ లక్ష్మితులసి లతోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కడప జిల్లాలో అన్ని ప్రాంతాల్లో శాఖలను విస్తృత పరుస్తూ.. ఖాతాదారులకు మెరుగైన, విశిష్టమైన బ్యాంకు సేవలు అందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బ్యాంకు ద్వారా ప్రజలకు కేవలం లావాదేవీలు మాత్రమే కాకుండా.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను లబ్దిదారులకు అందజేయడంలో పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. అర్హులైన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక చేయుతను అందించడంలో కూడా సహకారం అందించాలని కోరారు. అన్ని రంగాల ప్రజలకు, వారి అవసరాలకు అనుగుణంగా.. సేవింగ్, కరెంట్ ఖాతాదారులకు నమ్మకమైన సేవలు అందించాలన్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు లబ్దిదారుల్లో అవగాహన, నమ్మకాన్ని, ప్రోత్సాహాన్ని అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. బ్యాంకర్లకు, లబ్దిదారులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపడేలా సేవలు అందించాలన్నారు. భవిష్యత్తులో అధిక లాభాలు గడించి, జిల్లా ఆర్థిక ప్రగతిలో "యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" కూడా తమ వంతు భాగస్వామ్యం కావాలన్నారు.

డిజిటల్ లావాదేవీల నిర్వహణపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఇప్పటికే డిజిటల్ లావాదేవీల నిర్వహణలో జిల్లా 100% సఫలీకృతం అయిందన్నారు. కార్యక్రమంలో ముందుగా.. ప్రారంభోత్సవ పూజ, జ్యోతి ప్రజ్వలన.. అనంతరం బ్యాంకు పక్కనే నూతనంగా ఏర్పాటు చేసిన ఏటీఎం సెంటర్ ను కూడా వైవియూ విసి, యూబీఐ ఆర్ఎం లతో కలిసి జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం బ్యాంకు అధికారులు జిల్లా కలెక్టర్, విసి లను గౌరవ పూర్వకంగా.. పుష్ప గుచ్ఛం అందించి,

దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో "యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ఎర్రముక్కపల్లె బ్రాంచ్ మేనేజర్ భాను తేజ, ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ రవీంద్రా రెడ్డి, వివిధ శాఖల బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

## ఏది ధర్మం ఏది అధర్మం



**బేతంచెర్ల మే26 ( నందిపత్రిక ).** వేసవి సెలవుల సందర్భంగా మంగళవారం నాడు త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి "ఇందూ జ్ఞాన వేదిక "మిడుతూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లినంద్యాల జిల్లా బేతంచర్ల మండలం లోని సీతారామ పురం, శంకలాపురం గ్రామాలలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం ను ఇంటింటా నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు.త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుందన్నారు., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో,భగవద్గీత ప్రచారం చేస్తున్నామని,మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని, జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని, వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక-- మిడుతూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు కె.రామచంద్రుడు గోకారి శ్రీను రాఘవేంద్ర,రవి, జగదీష్, సుబ్బలక్ష్మి,సుజాత,హైమవతి, రమణమ్మ,రంగమ్మలు పాల్గొన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలో హుండీల లెక్కింపు





**శ్రీశైలం మే 26 (నంది పత్రిక)** (26.05.2026 ) జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,28,37,281/- లు నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 33 రోజులలో (23.04.2026 నుండి 25.05.2026 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 96 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 780 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 321 - యుఎస్ఏ డాలర్లు, 20 యు.ఏ.ఇ దిర్హామ్స్, 2- సింగపూర్ డాలర్లు, 25 ఇంగ్లాండు పౌండ్స్ , 14 మలేషియా రింగిట్స్ , 35 ఆస్ట్రేలియా డాలర్లు, 1 కువైట్ దీనార్, 105 కెనడా డాలర్లు, 200 ఓమన్ బైసాలు, 5 కత్తారు రియాల్స్ మొదలైనవి ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపును కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు పర్యవేక్షించారు. హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీమతి కె. కాంతివర్ధిని కూడా పాల్గొన్నారు.

అదేవిధంగా పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,

దేవస్థానం సిబ్బంది శివసేవకులు పాల్గొన్నారు.



# శుభకార్యాలప్పుడు 'అన్న క్యాంటీన్ల'కు విరాళాలు ఇవ్వండి





### పేదవారికి అన్నం పెట్టడంలో నిజమైన సంతృప్తి
### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు
### మధ్యాహ్న భోజనానికి విరాళం ఇచ్చిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్

**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** కుటుంబ శుభకార్యాలు, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, స్మారక దినాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో 'అన్న క్యాంటీన్ల'కు విరాళాలు అందించి పేదలకు అన్నదానం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు నగర ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలోని నిరుపేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందిస్తున్న అన్న క్యాంటీన్ల నిర్వహణలో సంపన్నుల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పేదవారికి అన్నం పెట్టడంలో లభించే ఆనందం, సంతృప్తి ఎంతో గొప్పదని తెలిపారు. నగరంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులు ముందుకు వచ్చి అన్న క్యాంటీన్ల నిర్వహణకు తోడ్పాటు అందించాలని కోరారు. అన్న క్యాంటీన్లలో అల్పాహారం ఒక్కో ప్లేట్‌కు రూ.22 వ్యయం అవుతుండగా ప్రభుత్వం రూ.17 సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. అలాగే మధ్యాహ్న, రాత్రి భోజనానికి ఒక్కో ప్లేట్‌పై రూ.34 వ్యయం అవుతుండగా ప్రభుత్వం రూ.29 సబ్సిడీ భరిస్తోందన్నారు. అందరి సహకారంతో మరింత మందికి భోజన సేవలు అందించగలమని కమిషనర్ పేర్కొన్నారు. నగరంలో 6 అన్న క్యాంటీన్లు ఉన్నాయని, ఒకరోజు ముందే విరాళం చేస్తే, దాత కోరిన రోజు భోజనం అందిస్తామని పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో చెల్లించే దాతలు నగరపాలక కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విరాళాలు అందించే దాతల వివరాలను అన్న క్యాంటీన్ స్క్రీన్‌లో ప్రదర్శించడంతో పాటు ప్రభుత్వం అభినందన సర్టిఫికెట్ అందజేస్తుందని తెలిపారు. కమిషనర్ పిలుపు మేరకు నగరపాలక సంస్థ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తన తల్లి స్మారకార్థం అన్న క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనానికి అయ్యే ఖర్చును విరాళంగా అందించారు. దీంతో అతన్ని కమిషనర్ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ

**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 26:** నంద్యాల జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ మంగళవారం బండి ఆత్మకూరు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ కళాశాలలోని గదులను అన్నింటిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఐఓ శంకర్ నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో స్వీపర్ గా పనిచేస్తున్న మక్బుల్ కు జీతం పెంచమని ప్రిన్సిపాల్ ను ఆదేశించడం జరిగిందని డిఐఓ శంకర్ నాయక్ తెలిపారు.

# మద్దిలేటి మరణం పార్టీకి తీరని లోటు

### డిసిసి అధ్యక్షులు అడ్వకెట్ క్రాంతి నాయుడు బోయ

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ మాజీ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు బోయ మద్దిలేటి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది క్రాంతి నాయుడు బోయ తెలియజేశారు. మద్దిలేటి మంగళవారం గుండె నొప్పితో మరణించడం చాలా బాధాకరమయిన విషయమని బీసీ సెల్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని మద్దిలేటి సేవలను కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని క్రాంతి నాయుడు తెలియజేశారు.




# జలధార-జలహారతి తో కర్నూలు జిల్లాకు జలశోభ



### వాననీటిని ఒడిసిపట్టిన జలధార-జలహారతి

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** జిల్లాలో 'జలధార-జలహారతి' కార్యక్రమం ఒక విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టింది. వీబీ జీ రామ్ జీ పథకం సమన్వయంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం, జిల్లాలోని భూగర్భ జల మట్టాలను పెంచడమే కాకుండా, వేలాది మంది కూలీలకు ఉపాధి కల్పిస్తోంది. కర్నూలు జిల్లాలో చెరువుల పూడికతీత, మైనర్ ఇరిగేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

**కరువు నేలలో చిగురిస్తున్న ఆశలు** వర్షాభావ పరిస్థితులను అధిగమించడానికి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి 'జలధార జల హారతి' ఒక వరప్రసాదంగా మారింది. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, జిల్లా యంత్రాంగం మైక్రో లెవల్ ప్లానింగ్‌తో ప్రతి గ్రామంలోనూ నీటి సంరక్షణ నిర్మాణాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా జిల్లాలో వేలాది సంఖ్యలో నీటి సంరక్షణ నిర్మాణాలు, చెరువుల పూడికతీత పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. వర్షపు నీరు వృథాగా పోకుండా పనులు చేపట్టడం వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగేందుకు దోహదపడుతోంది. వీబీ జీ రామ్ జీ (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) పథకం ద్వారా వేలాది మంది కూలీలు సొంత ఊర్లోనే ఉపాధి పొందుతున్నారు. జలధార కార్యక్రమం వల్ల జిల్లాలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. జిల్లాలోని కరువు పీడిత ప్రాంతాలైన ఆస్పరి, కోసిగిలో నీటిమట్టం సాధారణంగానే తక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు కరువుతో బాధపడిన ఈ ప్రాంతాలకు జలధార జలహారతి కార్యక్రమం వరప్రదాయినిగా మారింది. ఆస్పరి, కోసిగి మండలాల్లో సకాలంలో పూడికతీత, కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టడంతో ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకే చెరువులు, కుంటలు, కాలువలు జలకళను సంతరించుకున్నాయి.

ఆస్పరి మండలం బనవనూరు గ్రామంలో కారుమంచి వంక కు సంబంధించిన ఫీడర్ చానెల్ 700 మీటర్ల పొడవునా రూ.188620/- వ్యయంతో పునరుద్ధరణ పనులు చేపట్టడంతో మొన్న వచ్చిన వర్షానికి కారుమంచి వంక నుండి వర్షపు నీరు ఫీడర్ చానెల్ కు రావడంతో సమీపంలో భూములు ఉన్న రైతులు ఫీడర్ కాలువ నిర్మాణం సంతోషం వ్యక్తం చేశారు. ఈ నీటితో సుమారు 80 ఎకరాల భూమి కి మేలు కలుగుతుంది. ఈ పని వలన భూగర్భ జలాలు పెరిగాయి, సమీపంలోని బోర్లు రీఛార్జ్ అయ్యాయని, గ్రామస్థులందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే కోసిగి మండలంలో జలధార-జలహారతి పథకం కింద చేపడుతున్న పనులతో చెరువుల్లో వంకలు, వాగులు జలకళను సంతరించుకు న్నాయి. కొసిగి మండలంలో శనివారం అర్ధాత్రి కురిసిన భారీ వర్షం రైతుల పాలిట వరంగా మారింది. మండలంలో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో జిల్లా కలెక్టర్, జేసీలు స్వయంగా ఇక్కడ పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. భూగర్భజలాల పెంపునకు గల మార్గాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. తద్వారా మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు ఇప్పుడు మంచి ఫలితాలు ఇస్తున్నాయి. దుద్ది గ్రామ సమీపంలో వంకల్లో తవ్విన చిన్న చిన్న గుంతల్లో నీరు సమృద్ధిగా నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు రీఛార్జ్ కావడానికి ఇవి ఎంతగానో దోహదపడుతున్నాయి. కర్నూలు జిల్లాలో 6276 నీటి సంరక్షణ పనులను గుర్తించడం జరిగింది. ఇందులో 3,514 పనులు మంజూరు కాగా, 1882 పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు ఇప్పటివరకు రూ.145 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. ఇవి కాక జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ వల్ల మైనర్ ఇరిగేషన్ ట్యాంక్ లకు సంబంధించి 83 చెరువులలో పూడిక తీత, ఫీడర్ చానల్స్ క్లీనింగ్, షట్టర్, స్లూయిస్ ల మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పట్టుదల, అధికారుల నిరంతర పర్యవేక్షణ, ప్రజల భాగస్వామ్యం తో కర్నూలు జిల్లాలో జలధార - జల హారతి పనులు వేగంగా జరుగుతున్నాయి. జలధార కేవలం ఒక పథకం కాదు, జిల్లా భవిష్యత్తుకు భరోసా. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు అందిపుచ్చుకోవడం వల్ల కర్నూలు జిల్లా జలసిరితో కళకళలాడనుందని ప్రజలు భావిస్తున్నారు.



# యువత పొగాకు కంపెనీల మాయాజాలంలో పడొద్దు...

### అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** దేశంలో ముఖ్యంగా యువత పొకాకు కంపెనీలు చేసే మాయాజాలంలో పడవద్దని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 నీ పురస్కరించుకొని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పొగాకు వాడడం అంటే కేవలం సిగరెట్ తాగడం మాత్రమే కాదని గుట్కా పాన్ మసాలా ఈ సిగరెట్ హుక్కా, నషమ్ వంటివి తీసుకున్న కూడా కాన్సర్ బారిన పడతారని తెలిపారు. కాన్సర్ తో పాటు గుండెపోటు, పక్షపాతం వంధ్యత్వం లాంటి సమస్యలు కూడా వస్తాయని హెచ్చరించారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సి ఎస్ కే ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్ అంటే కేవలం ఊపిరితిత్తుల క్యాన్సర్ మాత్రమే అని చాలా మంది ప్రజలు అనుకుంటున్నారని ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అన్నవాహిక, పెద్దప్రేగు, లివర్ క్యాన్సర్ లాంటివి అనేక క్యాన్సర్ లు ఉన్నాయని ఇవన్నీ కూడా పొగాకు ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా సంభవిస్థాయిని యువత వీటి గురించి కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సింధియా శుభప్రద మాట్లాడుతూ దేశానికి యువత ప్రధానమని అదే యువత పొగాకు ఉత్పత్తులకు బానిస కావడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పొగాకు మత్తుకు బానిస అయిన వారికి ప్రత్యేక చికిత్స విధానాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అందులో డి అడిక్షన్ సెంటర్ లు ముఖ్యమని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్ గా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవి నాయక్, అతిథులుగా డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ రూఫస్, అసిస్టెంట్లు డా. నాగరాజు, డా చంద్రశేఖర్, డా. సుమన్, లెక్చరర్ సురేష్,ఎన్టిసిపి సైకాలజిస్టు చంద్రశేఖర్, సోమశేఖర్, ఎస్సార్ బ్రయన్, పీజీ వైద్యులు డా.కార్తీక్, డా. సురేష్, డాక్టర్ శ్రీలక్ష్మి హెల్త్ సూపర్వైజర్లు సాయిరాం మాధవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిలు ధరల పెంపుదను ఉపసంహరించుకోవాలి: సిపిఎం

**నంది పత్రిక ఆత్మకూరు....** ఆత్మకూరు :పెట్రోలు రూ. 2.61డీజిల్ పై 2.71పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం వెయ్యడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ డిమాండ్ చేశారు. పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని గౌడ్ సెంటర్లో మోటార్ సైకిల్ దొబ్బుతూ నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏ రణధీర్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 12 సంవత్సరాల కాలంలో 55 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరను 113 రూపాయలకు పెంచి ప్రజలకు మోయాలని భారాన్ని వేసిందని ఆయన విమర్శించాడు. దేశంలో అందరికీ సరిపడా చమురు నిల్వలు ఉన్నాయని నమ్మబలికిన కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిన వెంటనే చమురు ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని ఆయన విమర్శించాడు. ప్రధాని మోడీ పొదుపు చర్యలు ప్రకటించడం చమురులు ధరలు పెంచడానికేనని చాలా స్పష్టంగా బయటపడిందని ఆయన ఘాటుగా విమర్శించాడు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడం వల్ల చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు హోటళ్ళతోపాటు రెస్టారెంట్ల వరకు మూతబడి చాలామందికి ఉపాధి లేకుండా పోయిందని ఆయన విమర్శించాడు. ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వమే తన విధానాల వల్ల ఉపాధి లేకుండా చేస్తుందని ఇదేనా సుపరిపాలన అంటే మోడీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన నిలదీశాడు. నిజంగా ప్రజల పైన నమ్మకం ఉంటే ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ధరలు పెంచి ఓట్లు అడిగి ఉంటే మోడీ ప్రభుత్వం అసలు రంగు బయటపడేదని ఆయన ఘాటుగా విమర్శించాడు. నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2013లో 55 రూపాయలు పెట్రోల్ ధరలు ఉంటే ఢిల్లీ నగరంలో వచ్చి కేంద్ర ప్రభుత్వం పైన ఘాటుగా విమర్శించిన మోడీ 117 రూపాయలు పెట్రోల్ ధరలు పెరగడానికి కారకుడు అయ్యాడని కేవలం చమురు కంపెనీలకు ఊడిగం చేయడం కోసమే నరేంద్ర మోడీ తన పాలన చేస్తున్నాడని ఆయన తెలిపాడు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు చేయని స్థితిలో ఉన్నప్పుడు మళ్లీ చమురు ధరలు పెరగడం వల్ల రవాణా రంగంపై దాని ప్రభావం పడుతుందని దానివల్ల నిత్యవసర వస్తువుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపాడు. రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ఒక్క మాట మాట్లాడకుండా మౌనం వహించడం అంటేనే ప్రజలపై కేంద్ర ప్రభుత్వం ఎంత భారవేసినా మాకేం అభ్యంతరం లేదని గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు అని రాష్ట్ర ప్రజలపై భారం పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్రంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వంపై ఉందని ఆ రకంగా కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన డివిజన్ పెట్రోల్ ధరలు తక్షణమేఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశాడు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మోసకారి ప్రభుత్వమని, అమెరికాకు ఊడిగం చేసే ప్రభుత్వమని, ఇరాన్ అమెరికా మధ్య యుద్ధం జరిగినప్పుడు ఇరాన్ మన దేశానికి చమురు పంపించిందని కానీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెమరుషిప్పులను అడ్డుకోవడం ద్వారా మాత్రమే భారత దేశంలో చమురు కొరత ఏర్పడిందని కానీ మన దేశ ప్రధాని అమెరికాకు వ్యతిరేకంగా గాని, ట్రంప్ కు వ్యతిరేకంగా గాని ఒక్క మాట మాట్లాడకుండా మౌనంగా వహించడం అంటేనే అమెరికాకు ఎలాంటి గులాంగిరి చేస్తుందో చాలా స్పష్టంగా అర్థం అవుతుందని వారు ఘాటుగా విమర్శించారు. తాను చేసిన తప్పును ప్రజలపై మోపడం సరికాదని అందువల్ల పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్, నాయకులు సత్యనారాయణ, హుస్సేన్ భాష,రఫీ, రైట్బాషా, మా భాష,అస్లాం,మియాసా, మాలిక్,షఫీవుల్ల, చిన్నన్న, రజాక్, ఉషనాళం, దర్గయ్య,శేషయ్య, పాల్గొన్నారు.



# రఘురామకృష్ణం రాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి వెంటనే తొలగించాలి.

### ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సి బజారన్న

**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** రఘురామకృష్ణం రాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి వెంటనే తొలగించాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఇటీవల టిడిపి ఎమ్మెల్యే మరియు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ఒక ఛానెల్ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ నాకు రాజ్యాంగం ఇచ్చిన హక్కును బట్టి దళితుల ఓట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్లు నాకు గాని, మా పార్టీకి గానీ అవసరం లేదని దళితులను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గుచేటు. దళితుల ఓట్లతో గద్దెను ఎక్కిన కూటమి ప్రభుత్వం దళితులను ఉపయోగించుకుని గద్దెనెక్కిన తర్వాత అవసరం తీరిపోయిందని దళితులను అవహేళన చేసి మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ని వెంటనే డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తొలగించి, ఎమ్మెల్యే పదవి నుంచి రాజీనామా చేయించ వలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి విజ్ఞప్తి చేస్తున్నాము. మీరు గనుక ఆయనపై ( డిప్యూటీ స్పీకర్ పై ) చర్యలు తీసుకోని యెడల జరగబోయే పంచాయతీ ఎన్నికలలో గానీ, మునిసిపాలిటీ ఎన్నికలలో గానీ తెలుగుదేశం పార్టీకి దళితులు తగిన గుణపాఠం కచ్చితంగా చెప్తారని ఈ సందర్భంగా బజారన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ పాల్గొన్నారు.



# కార్డుదారులందరికీ సమయానికి నాణ్యత తో రేషన్ సరుకుల పంపిణీ

**అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు**

**దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా చేయాలి**

**డెలివరీ బాయ్స్ గ్యాస్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదు**

**జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులందరికీ రేషన్ సరుకులు నాణ్యంగా, సమయానికి అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈ-పోస్ యంత్రాల పనితీరు, ఎఫ్.పి. షాపుల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, అర్హులందరికీ సరుకుల పంపిణీ, దీపం పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. సరుకులు సకాలంలో అందుతున్నాయా? నాణ్యత ఎలా ఉంది? ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా? వంటి అంశాలపై ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందన్నారు.ప్రజలకు సరుకులు సక్రమంగా, సమయానికి అందడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. నాణ్యతతో కూడిన సరుకులు అందించడమే లక్ష్యమని, ఎవరూ డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. అక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లయితే ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. రేషన్ పంపిణీ ప్రతి నెల 1వ తేదీ నుంచి 10 లేదా 12వ తేదీలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెలా 25 వ తేదీ నుంచి వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందించడం జరుగుతోందన్నారు. ఎఫ్.పి. షాపుల విషయంలో కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏదైనా షాప్‌పై చర్యలు తీసుకోవాల్సి వచ్చినా ప్రజలకు సరుకుల పంపిణీ ఆగకుండా పక్క షాపులకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరఫరా కొనసాగించే విధంగా పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ప్రతి ఎఫ్.పి. షాప్‌లో ఎంత శాతం పంపిణీ పూర్తయింది, ఎంత నిల్వ ఉంది వంటి వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్పారు.. అలాగే దీపం పథకంలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ పరిధిలో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. కొంతమంది డీలర్లు ఉచితంగా ఇవ్వాల్సిన సిలిండర్లపై అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు కూడా విధించామని వెల్లడించారు. . దీపం పథకం అమలులో భాగంగా డెలివరీ బాయ్స్ ప్రవర్తనపై కూడా ఫిర్యాదులు వస్తున్నాయని, ఇప్పటికే 14 మంది డెలివరీ సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే ప్రజల సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. సరైన సేవ అందితే అందిందని, సమస్య ఉంటే సమస్య ఉందని ప్రజలు స్పష్టంగా తెలియజేయాలని కోరారు. ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్ కు అదనంగా డబ్బు వసూలు చేయకూడదని తెలిపారు. సిలిండర్ అందచేసే సమయంలో ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించేలా ఏజెన్సీ లు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం పూర్తి స్థాయిలో చేరేలా అధికారులు, డీలర్లు, ఏజెన్సీలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ... విజిలెన్స్ కమిటీ సభ్యులు ముఖ్యంగా రెండు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. మొదటిగా, అర్హులైన రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులు సమయానికి, పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదో పర్యవేక్షించాలని, రెండవదిగా ప్రజలకు పంపిణీ చేయాల్సిన సరుకులు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రమంగా మళ్లింపుకు గురికాకుండా చూడాలని తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా, వాటిని విజిలెన్స్ కమిటీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న హోమ్ డెలివరీ సదుపాయం అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఆ సేవలను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ రవాణా, రేషన్ సరుకుల డైవర్షన్‌పై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా పెద్ద ఎత్తున కేసులు నమోదు చేస్తున్నామని, ప్రతి వారం 15 నుండి 20 కేసుల వరకు విచారణ చేపడుతున్నామని వెల్లడించారు. గతంలో సీజ్ చేసిన వాహనాలపై కూడా విచారణ పూర్తయ్యాక సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించి వాహనాలను విడుదల చేసినట్లు తెలిపారు. ప్రతి శుక్రవారం ఈ కేసులపై ప్రత్యేక విచారణ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆదోని, పత్తికొండ ప్రాంతాల నుంచి అక్రమ రవాణా జరుగుతోందని మీడియాలో వచ్చిన కథనాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని, సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. అవసరమైన చోట 6-ఎ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. విజిలెన్స్ కమిటీలలో నాన్-ఆఫిషియల్ సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉద్దేశం ప్రజల్లో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. అధికారులు గుర్తించలేని సమస్యలను ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వినియోగదారుల ప్రతినిధులు తెలియజేస్తే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. డీలర్స్ అసోసియేషన్, ఎన్జీవోలు, వినియోగదారుల సంఘాలు తదితర వర్గాల ప్రతినిధులతో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా, రేషన్ సరుకులు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పౌరసరఫరాల శాఖ అధికారులు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు..

గత కొద్ది నెలల క్రితం ఆదోని ప్రాంతంలో నిర్వహించిన తనిఖీలలో పట్టుబడిన అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రతి దశలో కట్టుదిట్టమైన నిఘా అవసరమని తెలిపారు. చెక్‌పోస్టులు, రైస్ మిల్లులు, గోదాములు, రవాణా మార్గాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.అనంతరం రేషన్ సరుకులు పంపిణీ, గ్యాస్ సిలిండర్ల సరఫరా అంశాలపై కమిటీ సభ్యులు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పసుపు పండుగ వర్చువల్ మహానాడు 2026 ను విజయవంతం.చేద్దాం

**నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** స్థానిక బిర్లా కాంపౌండ్ లోని కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ వర్చువల్ మహానాడు విజయవంతం చేసేందుకు నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర కార్యాలయ మార్గదర్శకాలను క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని క్లస్టర్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు అన్ని విభాగాల నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. మహానాడు వేదికగా పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరించాలన్నారు .వర్చువల్ మహానాడుకు నాయకులు కార్యకర్తలు కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు .

## జిల్లాలోపరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలి

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**బీమవరం బ్యూరో చీఫ్ మే 26నంది పత్రిక** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంటే కేవలం అనుమతులు మంజూరు చేయడం మాత్రమే కాదని, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, ఇప్పటికే స్థాపించిన పరిశ్రమల సమస్యలను పరిష్కరించడం కూడా అధికారులు బాధ్యత అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు జిల్లా కలెక్టరేట్‌లోని వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, పరిశ్రమల విస్తరణ, ప్రభుత్వ సబ్సిడీలు, టూరిజం ప్రాజెక్టులు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అధికారులు మార్గదర్శకులుగా వ్యవహరించాలని సూచించారు. యువత స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడానికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించిన తరువాత వాటి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమలలో నైపుణ్యంతో కూడిన కార్మికుల కొరత, ఎగుమతుల అవకాశాల లభ్యత, ప్యాకింగ్ మరియు బ్రాండింగ్ సమస్యలు, ముడి సరుకు అందుబాటు వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. క్లస్టర్ల రూపకల్పన చేసుకున్న పారిశ్రామికవేత్తలకు డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) తయారీలో సహకారం అందించడంతో పాటు, పరిశ్రమ స్థాపన నుండి ఉత్పత్తి ప్రారంభ దశ వరకు ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లాలో తయారవుతున్న నాణ్యమైన ఉత్పత్తులకు సరైన బ్రాండింగ్, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ లేకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో మార్కెట్ విలువ దక్కడం లేదని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తులకు అనుబంధ బై-ప్రొడక్ట్స్ తయారీ ద్వారా అదనపు విలువను సృష్టించి, వ్యర్థాలను తగ్గిస్తూ ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. సమావేశంలో పలువురు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ప్రాజెక్టులను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అల్యూమినియం బిస్కెట్ల తయారీ యూనిట్ స్థాపనకు భూమి కేటాయింపు, కొమరాడలో పెట్ బాటిల్స్ పరిశ్రమ విస్తరణ, మార్టేరు మండలం జగన్నాథపురానికి చెందిన గోపాలకృష్ణ ఫ్యాక్టరీ విద్యుత్ సమస్య పరిష్కారం, మష్రూమ్ ఇండస్ట్రీ స్థాపన, గోదావరి కొబ్బరి క్లస్టర్ ఏర్పాటు తదితర అంశాలపై సహకారం కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీల వినియోగంపై అధికారులు పారిశ్రామికవేత్తలకు మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు. జిల్లాలో భూముల కొరత ఉన్న నేపథ్యంలో ఇండస్ట్రియల్ పార్కులలో పరిశ్రమల స్థాపనకు అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. సింగిల్ డెస్క్ పాలసీ అమలుపై సమీక్ష నిర్వహిస్తూ, ఏప్రిల్ 28 నుండి మే 26, 2026 వరకు ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 10 దరఖాస్తులు అందగా, వాటిలో 6 దరఖాస్తులు ఆమోదించబడినట్లు, ఒకటి తిరస్కరించబడినట్లు, మరో మూడు దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీ శాఖకు అందిన 17 దరఖాస్తుల్లో 14 దరఖాస్తులు మంజూరు చేయబడగా, మిగిలిన మూడు దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని పేర్కొన్నారు. బాయిలర్ శాఖకు సంబంధించి వచ్చిన ఒక దరఖాస్తు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో టూరిజం అభివృద్ధికి సంబంధించి కూడా పలువురు ఔత్సాహికవేత్తలు ముందుకు రావడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. రిసార్ట్స్ నిర్మాణం, బోటింగ్, రిక్రియేషన్ టూరిజం వంటి ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు పర్యాటక రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. అన్ని ప్రాజెక్టులు విజయవంతంగా స్థాపించబడాలని ఆకాంక్షిస్తూ జిల్లా కలెక్టర్ సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా టూరిజం అధికారి ఏ.వెంకట అప్పారావు, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, నాబార్డ్ డీడీఎం, జిల్లా రవాణా శాఖ అధికారి కృష్ణారావు, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి అప్పారావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, నూతన పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆక్వారంగ అభివృద్ధికి కట్టుబడి ఉంది.



**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

**బీమవరం బ్యూరో చీఫ్ మే 26 నంది పత్రిక** నాణ్యమైన ఉత్పత్తులు, శాస్త్రీయ పద్ధతుల అమలు, పర్యావరణ పరిరక్షణతో కూడిన ఆక్వా సాగుపై రైతులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు.మంగళవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ఆక్వారంగం రైతులు, ప్రతినిధులు, ఎగుమతి దారులతో ఆక్వాకల్చర్ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న కీలక సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా సమీక్షించ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు గ్రహించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎపి ఆక్వా స్టేక్ హోల్డర్స్ భాగస్వాములుగా అందరూ కమిటీ ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అప్సడా రిజిస్ట్రేషయిన్ లు వేగవంతం చేయాలని అన్నారు. ఎగుమతిదారులు రేట్లు పెంచేముందు రైతులతో చర్చించాలన్నారు. పెంచిన రేట్లు కనీసం 15 రోజుల వరకు స్థిరంగా ఉండేట్లు చూడాలని తెలియజేశారు. ఏ సీజన్ లో రైతులు రొయ్యలు, చేప పిల్లల విత్తనాలు వేస్తే దిగుబడులు అధికంగా వస్తాయో రైతులకు అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. ఫెర్టిలైజర్స్ పై రేట్లు నియంత్రణ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆక్వాకల్చర్ రంగం జిల్లాలో ఆర్థికాభివృద్ధికి ప్రధాన పాత్ర పోషిస్తోందని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆక్వారంగానికి అంతర్జాతీయ మార్కెట్లో ప్రత్యేకమైన గుర్తింపు ఉందని అన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆక్వా సాగులో విద్యుత్ సరఫరా, నీటి నాణ్యత, వ్యాధి నియంత్రణ, మార్కెట్ ధరలు, ఎగుమతుల పరిస్థితి, అనుమతులకు సంబంధించిన అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ఆక్వాకల్చర్ రంగానికి సంబంధించిన సమస్యలు, అభివృద్ధి చర్యలు, రైతుల సంక్షేమం మరియు పరిశ్రమలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న పరిస్థితుల వలన పెట్టుబడి వ్యయం పెరిగి, రొయ్యలు, చేపల ధరలు తగ్గడం, అదే సమయంలో మేత, విద్యుత్ మరియు లార్వా (రొవవం) ఖర్చులు పెరగడం వలన రైతులు తీవ్ర ఆందోళన కు గురువుతున్నారని అన్నారు. రైతులు ఎవరు ఆందోళన చందవద్దని, పరిస్థితి త్వరలోనే చక్కబడుతుందని రైతులకు తెలియజేశారు. మార్కెట్లో నాణ్యతలేని విత్తనాలు విక్రయించే హ్యాచరీలపై పర్యవేక్షణ పెంచాలని అధికారులకు సూచించారు. ఆక్వా సాగులో వస్తున్న కొత్త రకం వైరస్లు, వ్యాధుల వ్యాప్తి నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. "ఆక్వా రంగం" రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని, రైతులు నష్టపోకుండా నాణ్యమైన ఇన్పుట్స్ (మేత, విత్తనం) సరసమైన ధరలకే లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. దళారీ వ్యవస్థను అరికట్టేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్జాతీయ మార్కెట్లో పోటీని తట్టుకునేలా సరికొత్త సాంకేతికతను రైతులకు తెలియజేయాలన్నారు. నకిలీ మందులు, నాణ్యత లేని మేత విక్రయించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. స్థానిక మార్కెట్లలో కూడా ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేవిధంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యాపారవేత్తలు, రైతులు సమిష్టి కృషితోనే సమస్యలు ఎదుర్కోవచ్చని అన్నారు. ఈ సమావేశంలో అప్సడా డైరెక్టర్ వి.సత్యనారాయణరాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి డి.శ్రీనివాస్, సహాయ సంచాలకులు ఎల్. ఎల్. ఎన్. రాజు, ఎంపెడా డిడి ఆనంద్, ఆక్వా రంగరైతులు మరియు ప్రతినిధులు, హ్యాచరీ యజమానులు, ఫీడ్ కంపెనీ ప్రతినిధులు, ఎగుమతిదారులు, మత్స్యశాఖ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకే మహానాడు

**- కార్యకర్తే అధినేత అని ప్రపంచానికి చాటి చెప్పే మహా వేదిక**

**- స్త్రీశక్తి నినాదంతో నవశకానికి నాంది పలికే మహానాడు**

**- రెండేళ్ల విజయాలను ప్రజల ముందుంచుతాం**

**- అభివృద్ధి విఘాత రాజకీయాలను ఎండగడతాం**

**- పసుపు జెండాతో రాష్ట్రం మొత్తం పండుగ వాతావరణం**

**- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి,బ్యూరో చీఫ్ మే 26: నంది పత్రిక** తెలుగు ప్రజలు ఘనంగా చేసుకునే ఆత్మీయ రాజకీయ పండుగ మహానాడు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తే అధినేత అన్న మహోన్నత సిద్ధాంతాన్ని దేశానికి చాటి చెప్పిన చారిత్రాత్మక వేదిక మహానాడు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళల సాధికారతకు అండగా నిలిచిందని, ఈసారి "స్త్రీశక్తి" నినాదంతో మహానాడు నిర్వహించడం గర్వకారణమన్నారు. మహిళా శక్తి, యువశక్తి, రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో మహానాడు-2026 కొత్త దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు. మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసిన పార్టీ తెలుగుదేశమేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతే రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాది అని పార్టీ ఎప్పటినుంచో నమ్ముతోందన్నారు. మహానాడు-2026 కేవలం పార్టీ సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదిక అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వేగంగా నడిపించే సంకల్పానికి ఇది తొలి మెట్టు అవుతుందని తెలిపారు. రాష్ట్ర యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పెట్టుబడులు తీసుకురావడం, పారిశ్రామికాభివృద్ధి వేగవంతం చేయడం మహానాడు ప్రధాన ధ్యేయాల్లో ఒకటన్నారు.కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ విజయాలను మహానాడు వేదికగా ప్రజల ముందుంచుతామని మంత్రి తెలిపారు. అలాగే రాబోయే మూడేళ్లలో రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అనుసరించే దశ, దిశను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివరిస్తారని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం పనిచేస్తోందనే స్పష్టమైన సంకేతాన్ని మహానాడు ద్వారా రాష్ట్రానికి అందిస్తామని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాలకు ప్రభుత్వం ఏం చేయబోతుందనే దానిపై స్పష్టమైన కార్యాచరణను వెల్లడిస్తామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే గొడ్డలి పార్టీ విధ్వంసక రాజకీయాలను మహానాడు వేదికగా ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మంత్రి ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పెట్టుబడులను తరిమేయడం, యువత భవిష్యత్తును చీకటిలో నెట్టడం గత పాలకుల అసలు స్వరూపమని మండిపడ్డారు. మహానాడు-2026ను మహోత్సవంలా నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు అపార ఉత్సాహంతో సిద్ధమయ్యారని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామగ్రామాన పసుపు జెండా రెపరెపలాడుతోందని చెప్పారు. రేపు ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ కేంద్రాలకు వేలాదిగా తరలివచ్చి మహానాడును విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. మహానాడు అంటే కేవలం సభ కాదుఽ అది తెలుగు జాతి గర్వంఽ కార్యకర్త ఆత్మవిశ్వాసంఽ భవిష్యత్ ఆంధ్రప్రదేశ్‌కు బంగారు బాట వేసే మహాసంకల్పం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## "2027 నాటికి పశ్చిమగోదావరి జిల్లాను సంపూర్ణ అక్షరాస్యతా జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వంద శాతం అక్షరాస్యత సాధించాలి"

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



**బీమవరం బ్యూరో చీఫ్ మే 26నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం రెండో దశ అమలుకు సంబంధించి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా స్థాయి కన్వెర్జెన్సీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమ అమలు విధానం, లక్ష్యాలు, శిక్షణా షెడ్యూల్, అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్స్ వాలంటీర్ టీచర్ల అనుసంధాన ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో 202627 సంవత్సరానికి సంబంధించి మొత్తం 1,05,561 మంది నిరక్షరాస్యులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 52,781 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. మిగిలిన 52,780 మందికి వచ్చే ఏడాది అక్షరాస్యత కల్పించి 2027 నాటికి జిల్లాను సంపూర్ణ అక్షరాస్య జిల్లాగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యులను పూర్తిస్థాయిలో గుర్తించి, వారందరికీ అక్షరాస్యత అందించేందుకు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కార్యక్రమం కేవలం చదవడం, రాయడం నేర్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆత్మవిశ్వాసం పెంపొందించే ఉద్యమంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్షరాంధ్ర రెండో దశ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ప్రతి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్లు మరియు వాలంటీర్ టీచర్లను అనుసంధానం చేసే ప్రక్రియను మే 28 నుండి ప్రారంభించి వచ్చే నెల 20వ తేదీలోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, స్వర్ణగ్రామ సిబ్బంది, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, స్వర్ణవార్డు సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిరక్షరాస్యుడిని యాప్‌లో నమోదు చేయడమే కాకుండా, వారికి బోధించేందుకు తగిన వాలంటీర్లను సమర్థవంతంగా అనుసంధానం చేయాలని సూచించారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఏడాది మొదటి విడతలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో 26,313 మంది నిరక్షరాస్య డ్వాక్రా మహిళలను గుర్తించామని తెలిపారు. అలాగే డ్వామా ద్వారా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న 19,920 మంది నిరక్షరాస్య పురుషులను గుర్తించినట్లు వెల్లడించారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలకు చెందిన 6,548 మంది మహిళలకు అక్షరాస్యత కల్పించాల్సి ఉందన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన శిక్షణా షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం జూన్ 23న నిర్వహించబడుతుందని, అనంతరం జూన్ 30న జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అలాగే జూలై 1 నుండి జూలై 20 వరకు మండల స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. జూలై 21 నుండి జిల్లావ్యాప్తంగా అక్షరాంధ్ర తరగతులు ప్రారంభించి 2027 మార్చి 15 వరకు నిరంతరంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మార్చి నెల చివరలో ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్ష నిర్వహించి అభ్యాసకుల అక్షరాస్యత స్థాయిని అంచనా వేయనున్నట్లు తెలియజేశారు.అక్షరాస్యత సాధనలో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని5 జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, జెడ్పి సీఈవో పి. జగదాంబ, డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, డ్వామా పి.డి కె.సి.హెచ్.అప్పారావు, సిపిఓ శివ పార్వతి, డిపిఓ వై.దోసిరెడ్డి, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, మెప్మా పీడీ హెప్సిబా, డీఈవో ఇ.నారాయణ పాల్గొన్నారు.

# జిల్లాను పారిశ్రామిక అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి.



**క్లస్టర్ ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు వస్తే యువతకు సింగిల్ విండో పథకం ద్వారా అనుమతులు మంజూరు.**

**నూతన పరిశ్రమలు స్థాపనకు మౌళిక సదుపాయాలు, బ్యాంకు రుణాలు మంజూరులో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి.**

**జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఇ పి సి)సమావేశంలో**

**జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష ...**

**ఏలూరు, బ్యూరో చీఫ్ మే 26నంది పత్రిక** : జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఇ పి సి )సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిషత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లక్ష్యాలను పూర్తిచెయ్యాలని ఆదేశించారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు వెలుగులు నింపాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులు నాణ్యతను మరింత పెంచి, అందమైన ప్యాకింగులు, రవాణా, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజనకుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. భాగస్వామ్య సదస్సులో ( మీఖం ) ఏలూరు జిల్లాలో పది పరిశ్రమలు ప్రగతిని మండలాలు వారీగా సమీక్షించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ 168 కాగా 102 గ్రౌండింగు అగుటపట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ మిగతా 66 బ్యాంకు రుణాలను ఇప్పించి, ఈనెల చివరినాటికి ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు నూటికినూరు శాతం లక్ష్యాలను పూర్తి చెయ్యాలని ఆదేశించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 130 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ కాగా, ఇదేస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీనియోజక వర్గానికి ఇండస్ట్రియల్ ( ఎంఎస్ ఎం ఈ) పార్కులు చింతలపూడి నియోజకవర్గం ప్రారంభోత్సవానికి సిద్ధం చెయ్యాలని, ఏలూరు నియోజకవర్గం రెండు నెలలోనూ, కైకలూరు, పోలవరం నియోజక వర్గంలో మూడునెలల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మిగిలిన నూజివీడు, దెందులూరు, ఉంగుటూరు నియోజక వర్గాల్లో ఈ నెల చివరినాటికి శంకుస్థాపనలకు సిద్ధం చెయ్యాలని అన్నారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపనకు అవగాహన కల్పించి, సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు జారీ చెయ్యాలన్నారు. పరిశ్రమలు రాయితీపై సమీక్షించి సన్న, చిన్న, యంయస్ యంఇ పరిశ్రమలు పెట్టుబడి రాయితీ 13 యూనిట్లకు రూ 19.12 కోట్లు, స్టాంపు డ్యూటీ సబ్సిడీ రెండు యూనిట్లకు రూ 7.50 లక్షలు, మంజూరు చేసామని తెలిపారు. రాంప్ ప్రోగ్రాం నందు ఇచ్చిన టార్గెట్స్ జూన్ నెలాఖరు లోగా పూర్తిచెయ్యాలని, అలాగే సెర్ప్, మెప్మా డిపార్ట్మెంట్స్ తో కలిసి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ప్రోగ్రాంని నిర్వహించామని అన్నారు. జెడ్ ఏజెన్సీని త్వరగా టార్గెట్ కంప్లీట్ చేసేలా చూడాలని అని రాంప్ నోడల్ ఆఫీసరు యన్.జితేంద్ర బాబుని జిల్లా కలెక్టరు ఆదేశించారు. రూ 20 లక్షలు వ్యయంతో పచ్చి కొబ్బరి బొండాలతో పీచుపరిశ్రమ యూనిట్ స్థాపనకు ఏలూరు రూరల్ మండలంలో గాని పెదపాడు మండలంలో గాని 50 సెంట్లు భూసేకరణ చెయ్యాలని అన్నారు. యూనిట్ స్థాపనకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను గుర్తించాలని డిఆర్డిఏ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం ఆర్.వెంకటరావు, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా పరిశ్రమలు తనిఖీ అధికారి కె.కృష్ణమూర్తి, డిఆర్డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, జిల్లా స్కిల్ డెవలప్మెంటు అధికారి యన్.జితేంద్రబాబు, విద్యుత్తు శాఖ యస్ఇ పి.సల్మాన్ రాజు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.షాజానాయక్, యల్డియం డి.నీలాద్రి, మత్స్యశాఖ డిడి బి.రాజ్ కుమార్, సంబంధిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొత్త చట్టం ద్వారా ఉపాధి కూలీల నోట్లో మట్టి కొడుతున్న కేంద్ర ప్రభుత్వం

**ఏపీ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్**



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు 100 రూపాయలు నుండి 200 రూపాయలు మాత్రమే కూలీ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ నుండి పేదలను దూరం చేసేందుకు జి రామ్ జి చట్టాన్ని తెచ్చి ఉపాధి కూలీల నోట్లో మట్టి కొట్టడానికి ప్రయత్నం చేస్తున్నదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా కర్నూలు రూరల్ మండలం గార్గేయపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేసే ప్రాంతానికి ఆవుల శేఖర్ తో పాటు కర్నూల్ రూరల్ మండలం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బత్తిని సురేంద్ర యాదవ్ లు వెళ్లి అక్కడ కూలీల దగ్గరికి వెళ్లి వారి కష్టాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. గార్గేయపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు 100 నుండి 150 రూపాయలు మాత్రమే కూలీ పడుతున్నదని, కొలతల ప్రకారం పనిచేసినప్పటికీ కష్టానికి తగ్గ కూలి రావడంలేదని తమతో కూలీలు ఆవేదన చెందినట్లు తెలియజేశారు. ఉపాధి హామీ చట్టం వచ్చినప్పటినుండి గార్గేయపురం గ్రామంలో గడ్డపారలు,మెడికల్ కిట్లు, గుడారాలు, మజ్జిగ, త్రాగునీరు ఎటువంటి సౌకర్యాలు లేకుండా చేశారని వారు తెలిపారు.ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాల్లో మెడికల్ కిట్లు, గుడారాలు,మజ్జిగ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలని, రోజు కూలి 700 రూపాయలు ఇచ్చి, 200 పని దినాలు కల్పించాలని, వలసలు ఆపాలని,గడ్డపారలు,పనిముట్లు ఇవ్వాలని, కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టం రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనునిత్యం పోరాటాలు చేస్తున్నదని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడం కోసం కూలీలు అందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో ఉపాధి హామీ కూలీలకు 307/- రూపాయలు ఎక్కడ చెల్లించడం లేదని, 100 రూపాయల నుండి 200 రూపాయల లోపు మాత్రమే తక్కువ కూలి చెల్లించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారన్నారు . తక్కువ కూలి ఇస్తున్నందున అన్ని గ్రామాల్లో ఉపాధి కూలీల హాజరు కూడా అంతంత మాత్రమే ఉన్నదని అన్నారు.ఉపాధి కూలీల సమస్యలపై జిల్లా కలెక్టర్ మరియు డ్వామా పి డి ల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసులు**

**నందికొట్కూరు మే 26(నంది పత్రిక )** జూన్ 1 నుండి 5 వరకు కోటప్పకొండ లో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి యువజన విద్యాసాంస్కృతిక యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంగర శ్రీనివాసులు పిలుపునిచ్చారు మంగళవారం నాడు నందికొట్కూరు పట్టణంలోని వైష్ణవి కళాశాల ముందు యువజన సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొంగర శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 600 మంది యువజనులతో ఈ శిక్షణ తరగతులు కోటప్పకొండలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణ తరగతులు యువతలో రాజకీయ అవగాహన, సామాజిక బాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ముఖ్య వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో సినీ ప్రముఖులు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని యువతకు మార్గనిర్దేశనం చేయనున్నారని ఆయన తెలిపారు. అదనంగా, గ్రూప్ డిస్కషన్లు, వర్క్‌షాపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉద్యమ అనుభవాల వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయని చెప్పారు.అదేవిధంగా, నేటి పరిస్థితుల్లో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. 2026 నాటికి నిరుద్యోగ సమస్య మరింత తీవ్రమై, నిరుద్యోగ రేటు సుమారు 7.7 శాతం వరకు పెరిగిందని, ఉపాధి కోసం యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలు కాలేదని, నిరుద్యోగ భృతి 3,000 చెల్లింపులు సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల నిధులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేకపోయారని, మెగా డీఎస్సీ ద్వారా 23,000 పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి తక్కువ పోస్టులతోనే సరిపెట్టారని విమర్శించారు.యువత పూర్తిగా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతున్న సందర్భంలో మెరుగైన విద్య వైద్యం ఉపాధ్యాయ లక్ష్యంగా యువతను పోరాటాల వైపు నడిపించడానికి జూన్ 1-5 వరకు కోటప్పకొండ లో జరిగే యువజన విద్య రాజకీయ సంస్కృత శిక్షణ తరగతులు వేదిక కానున్నాయి కావున నందికొట్కూర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో యువకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నందికొట్కూరు తాలూకా నాయకులు శేషన్న, అనిల్, ఆనంద్ రాజ్, సుబ్బన్న, చక్రవర్తి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు



## జూన్ 1 రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి ::

### ఏపీ రైతు సంఘం




**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** జూన్ 1 న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏ ఐ కె యస్ ) చేపట్టిన ధర్నాలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో రైతు సంఘం శ్రేణులు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం పిలుపునిచ్చారు. స్థానిక సి ఆర్ భవన్ లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె నాగేంద్రయ్య అధ్యక్షతన కరపత్రం విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యస్ మునెప్ప, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, ఏఐటిసి నగర అధ్యక్షులు చంద్రశేఖర్, కృష్ణారెడ్డి,తుగ్గలి మండల కార్యదర్శి చదువుల కాశీనాథ్,ఏ ఐ యస్ యఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష, డప్పు కళాకారుడు మాణిక్యం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంఘం ఏ ఐ కె యస్ కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగనాథం మాట్లాడుతూ.... ఖరీఫ్ సీజన్ మొదలు అవ్వతున్నందున రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలు ఎరువులు సబ్సిడీ ద్వారా ఇవ్వాలని రైతులకు కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని పెరిగిన అన్ని రసాయనిక ఎరువుల ధరలు తక్షణమే ఉపసంహరించాలని, రైతులకు కౌలు రైతులకు ఉచిత పంట భీములను వర్తింపజేయాలని అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని అలాగే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న అన్నదాత సుఖీభవ పథకం డబ్బులను 20వేల రూపాయలు నుండి 50 వేల రూపాయలకు పెంచి ఒకేసారి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా రైతులందరూ ఒక రెండు లక్షల రూపాయల పంట రుణాలు మాఫీ చేయాలి. పెరిగిన వ్యవసాయ పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా బ్యాంక్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు ఇవ్వాలి అలాగే గ్రామసచివాలయంలో అన్ని రకాల పంటలకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి మరియు జిల్లాలో రెవెన్యూ అధికారులు వ్యవసాయ అధికారులు సమన్వయంతో గ్రామాలలో గ్రామసభలు జరిపి భూ యజమానితో సంబంధం లేకుండా కవులు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి మరియు బ్యాంకులలో పంట రుణాలు ఇవ్వాలి అదేవిధంగా భారత ప్రభుత్వం అమరికత చేసుకున్న వాణిజ్య ఒప్పందం ఉపసంహరించుకోవాలి అన్ని ఆయన ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

## నగరపాలక హెల్ప్‌లైన్‌తో వేగవంతమైన సేవలు

### కొత్త హెల్ప్‌లైన్ నెంబర్ ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** నగరపాలక సంస్థ సేవలు ప్రజలకు సులువుగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఉచితంగా కాల్ చేసి పలు రకాల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌ను మంగళవారం నగరపాలక కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలు పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యలను సులభంగా తెలియజేసేందుకు ప్రత్యేక టోల్‌ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 1800 425 9766 నెంబర్‌కు కాల్ చేయవచ్చని, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపాలనుకునే వారు 7422992299 నెంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ గది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం కూర్చొనే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, ఎండ నుండి రక్షణ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హెల్ప్ డెస్క్‌లో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా వచ్చే ఫిర్యాదులను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. సమస్య అందిన వెంటనే సంబంధిత అధికారులకు, విభాగాధిపతులకు సమాచారం అందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్లు రామకృష్ణ, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సి ప్లైన్ ట్రైల్ రన్ మాత్రమే చూశారు ప్రారంభోత్సవం కాదు .

### టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ




**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ఇటీవల సీప్లైన్ గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కొన్ని అనుచితవ్యాఖ్యలు చేశారు . సీప్లైన్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం ట్రైలు మాత్రమే చూశారు తప్ప ప్రారంభోత్సవం చేయలేదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ తెలిపారు ఈ విషయమై వారు స్పందిస్తూ సీప్లైన్ భూభాగంపై కాకనీటిప్రాంతంలోఉపయోగించుకునే దానికి అవకాశం ఉంటుందని అలాగే దూర భారాన్ని కూడా తగ్గించే వీలు ఉంటుందని తెలియజేశారు 2017 లో నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం దురదృష్టవశాత్తు రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డి దీనిని విస్మరించారని అయితే 2024లో తిరిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుండి శ్రీశైలం కు ఈ సీప్లే న్ ట్రైలు చూశారని ఇది సక్సెస్ అయినందున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు దీని ద్వారా ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తూనారని ఇది గమనించని ఎస్వీ మోహన్ రెడ్డి గారు దీనిపై విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇటీవల వైయస్ జగన్మోహన్ రెడ్డి హత్యా రాజకీయాలను గురించి మాట్లాడుతూ తన తాత రాజా రెడ్డి ని హత్య చేసిన అంశం గురించి ప్రస్తావించగా రాజారెడ్డి చరిత్ర ఏమిటో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసుకునేలా చేసినారని వారి బాధితులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని ప్రజలు తెలుసుకునేలా చేసినందుకు జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన కృష్ణమ్మ, ఎస్వీ కుటుంబం అంటే జిల్లాలో మంచి పేరు ఉందని అయితే ఎస్వీ మోహన్ రెడ్డి తన కుటుంబ గౌరవాన్ని మంటగలిపేలా అనవసరమైన విమర్శలకు దిగి కుటుంబ గౌరవాన్ని పోగొట్టుకున్నారని ఎంతో హుందాగా వ్యవహరించాల్సిన మీరు ఇలా జగన్ కోసం నిజానిజాలు తెలుసుకొని మాట్లాడవలసిన మీరు తప్పుడు ఆలోచనలతో ముఖ్యమంత్రి గారి పై విమర్శలు చేయడం సమంజసం కాదని మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం చేసే మంచి పనులను సమర్థించి తప్రజలకు అవసరమైనటువంటి సమస్యల పైన సూచనలు ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంలో తెలియజేశారు .

# పనితీరు మెరుగుపరుచుకోండి

**క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రాధాన్యత క్రమంలోనే అంచనాలు రూపొందించాలి**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** నగరపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులు తమ పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు, నిర్వహణ పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ అధికారులు ప్రతిరోజూ ఉదయం కనీసం రెండు గంటల పాటు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా సమయంలో అమినిటీస్ కార్యదర్శులు తప్పనిసరిగా ఫీల్డ్‌లో తిరిగి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారికి వైర్‌లెస్ సెట్లు తప్పనిసరిగా ఉండాలని, ఏసీసీఎంఎంఎస్ యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నాణ్యత ప్రమాణాలు పాటించిన తరువాత మాత్రమే బిల్లులు మంజూరు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. పనులు పూర్తిస్థాయిలో ముగియకముందు బిల్లులు చేయరాదని, ఫినిషింగ్ పనుల్లో నిర్లక్ష్యం సహించబోమన్నారు. ఇష్టానుసారంగా అంచనాలు రూపొందించకుండా, నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యత క్రమంలోనే ఎస్టిమేట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యుత్తు దీపాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక అవసరాలకు సంబంధించి ఏడాది కాలానికి ముందస్తు పక్కా ప్రణాళికతో నిర్వహణ పనులు చేపట్టాలని సూచించారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం చేపట్టనున్న పూడికతీత పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం ఉన్న రహదారుల మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలన్నారు. పైప్‌లైన్, కొళాయి పనుల కోసం తవ్విన రహదారులను సంబంధిత యజమానులతోనే వెంటనే పూడ్చించాలని సూచించారు. భవిష్యత్తులో ఎక్కడైనా గుంతలు కనిపిస్తే వెంటనే పూడ్చివేయాలని, డబ్ల్యూబీఎం రహదారుల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా ట్రీ గార్డులు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటర్ ఫౌంటెన్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. తాగునీటి సరఫరా, నిర్వహణ పనుల్లో కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, హార్టికల్చర్ ఏడి, ప్రతాప్ రెడ్డి, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## మారుతి నగర్ లో ప్రజా సమస్యలపై సిపిఐ ప్రజా చైతన్య యాత్ర.

### రెండో రోజు మారుతి నగర్ లో ప్రజా చైతన్య యాత్ర.




**నందికొట్కూరు మే 26(నంది పత్రిక )** మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ నందు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘు రామ్మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీవాసులతో మాటామంతి జరపగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మారుతి నగర్ కాలనీలో అన్యాక్రాంతమైన ఇళ్ల స్థలాలను గుర్తించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించాలని కోరారు. కాలనీలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేయడంతో పాటు, నిరుద్యోగ యువతకు ,మహిళలకు ఉపాధి కల్పించేలా శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అదేవిధంగా కాలనీలో వర్షాకాలంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరకుండా ఉండేందుకు మిడుతూరు రహదారిలో ప్రత్యేక డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యలను సావధానంగా విన్న రఘురామమూర్తి ప్రజా సమస్యలపై వచ్చిన వినతులను ప్రభుత్వం దృష్టికి సిపిఐ ఆధ్వర్యంలో తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం కోసం పోరాటాల కొనసాగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాముడు, రమణయ్య, మహమ్మద్ రఫీ, ముర్తు జావలి, రంగసామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలతో నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలి

**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వసతి గృహాల్లో విస్తృత స్థాయిలో మొక్కల నాటేందుకు అధికారులు సమగ్ర కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి**

**మియావాకి విధానంలో హైడెన్సిటీ, అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్‌లు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**

**కర్నూలు, నంది పత్రిక బ్యూరో....**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా జిల్లాలో నెట్ జీరో హెల్తీ క్యాంపస్‌ల ఏర్పాటుకు చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల అమలు, నెట్ జీరో,హెల్తీ క్యాంపస్ సంబంధిత అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని విద్యాసంస్థలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, సంక్షేమ హాస్టళ్లు పర్యావరణ హిత కేంద్రాలుగా రూపుదిద్దుకోవాలని తెలిపారు. నెట్ జీరో ఎనర్జీ లక్ష్యంతో నెడ్‌క్యాప్ ద్వారా సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచాలని సూచించారు. మియావాకి విధానంలో హైడెన్సిటీ మరియు అల్ట్రా హైడెన్సిటీ ప్లాంటేషన్‌లను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పావు ఎకరా (25 సెంట్లు) విస్తీర్ణంలో ఏడు లేయర్ల విధానంలో సుమారు 1625 మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఇందులో సుమారు 125 చిన్న మొక్కలు, 100 పెద్ద మొక్కలు చొప్పున కలిపి వివిధ రకాల మొక్కలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా 425 రకాల మొక్కలతో జీవ వైవిధ్యాన్ని పెంపొందించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పావు ఎకరా స్థలం అందుబాటులో ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి పనులు ప్రారంభించాలని డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ తదితర శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో వారి అవసరాలకు అనుగుణంగా ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 నాటికి అన్ని స్థలాలను గుర్తించి, మొక్కలను సిద్ధంగా ఉంచి విస్తృత స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమగ్ర కార్యాచరణ ఉండాలని తెలిపారు.నెట్ జీరో కార్యక్రమాల్లో భాగంగా బయో వేస్ట్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రీన్ వాటర్ నిర్వహణలో భాగంగా సోక్ పిట్లు, రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్లు,గ్రే వాటర్ పిట్ లు , కిచెన్ వేస్ట్ పిట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైన ప్రదేశాల్లో ఈ పనులను ఎన్ఆర్ఈజీఎస్ పనుల ద్వారా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ, శుభ్రత, పునరుత్పాదక శక్తి వినియోగం వంటి అంశాలను సమన్వయం చేస్తూ జిల్లాను ఆదర్శ నెట్ జీరో జిల్లా దిశగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ఈ సమావేశానికి డ్వామా పీడీ నర్సింహారెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక , బీసీ వెల్ఫేర్ ప్రసూన , ట్రైబల్ వెల్ఫేర్ సురేష్ ,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , డిపిఓ భాస్కర్ , సమగ్ర శిక్ష అభియాన్ పిఓ లోకరాజు, జడ్పీ సీఈవో వెంకటరమణారెడ్డి , మైనారిటీ వెల్ఫేర్ మరియు నేడ్ క్యాప్ , సంబందించిన అధికారులు పాల్గొన్నారు.





## కన్నులపండుగా గా మహానాడు ను విజయవంతం చేయండి

### కమ్మరి పార్వతమ్మ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**పశ్చిమ ఆసియా దేశాల యుద్ధ ప్రభావంతో పొదుపు చర్యల్లో భాగంగా డిజిటల్ మహానాడుకు టీడీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దీన్ని అందరం విజయవంతం చేద్దామని టీడీపీ నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. 48. 49. ,వార్డ్ ఇన్చార్జిలతో సమావేశమై మహానాడు ను విజయవంతం చేయాలని ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు మహిళా ప్రతినిధులకు ఈ సందర్భంగా తన కార్యాలయం నుండి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ,సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ అబ్జర్వర్ గా తనను నియమించిన నారా చంద్రబాబు నాయుడు ,యువ నాయకులు లోకేష్ బాబు కి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు, రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్ స్థాయిలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో కనులపండువగా మహానాడు కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. ప్రతి క్లస్టర్లో ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు జరిగే మహానాడును జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు , టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ సారథ్యంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. లైవ్ టెలికాస్ట్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, నియోజకవర్గ ఇన్చార్జులు పాల్గొంటారని తెలిపారు. మొదటి రోజు అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించడం, పార్టీ జెండా ఆవిష్కరణ, సీనియర్ నాయకులకు సన్మానంలి వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. తెదేపా డిజిటల్ మహానాడును టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెదేపా కుటుంబ సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలియజేశారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

# స్వచ్ఛతలో భాగస్వాములవుదాం



## నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు

## బక్రీద్ పండుగకు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జమ్మిచెట్టు వద్ద ఉన్న ఈద్గా వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లిం సోదరులతో కలిసి కమిషనర్ స్వచ్ఛత పనులు చేపట్టారు. అనంతరం స్వచ్ఛత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంతకుముందు 2వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ చేశారు. కుమ్మరిగేరి, చిత్తారి వీధి, జోహరాపురం ప్రాంతాల్లో స్వచ్ఛత, పూడికతీత పనులను పరిశీలించారు. జమ్మిచెట్టు వద్ద హంద్రీ నది ఒడ్డున ఉన్న ధోబీఘాట్‌ను పరిశీలించారు. అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా 4వ ఉద్యోగుల కాలనీలో స్థానికులతో కలిసి రహదారి సమస్యను పరిశీలించారు. అలాగే నరసింహారెడ్డి నగర్‌లో కే.సీ. కెనాల్ ఒడ్డున ఉన్న కాలనీలో పర్యటించారు. రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్ల మరమ్మత్తుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రహదారుల నిర్మాణం నుంచి మురుగు కాలువల శుభ్రత వరకు నగరపాలక ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో నిత్యం స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. వచ్చే నెల రోజులపాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించి నగర స్వచ్ఛతకు వారి సహకారం



తీసుకుంటామన్నారు.

**బక్రీద్ పండుగకు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు** ఈ నెల 28న బక్రీద్ పండుగ పురస్కరించుకుని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య పనులు ఇప్పటికే ప్రారంభించామని, తాగునీరు తదితర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఆర్. రాజు, హుస్సేన్, నాగేశ్వరరావు, అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచాలి..

## ప్రజల్లో సానుకూల అభిప్రాయం తీసుకురావాలి

## ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయాలి..

## పర్సెప్షన్ సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, మే 26(నంది పత్రిక):-** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల సంతృప్తి అత్యంత కీలకమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజల వద్ద విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పెన్షన్ పంపిణీ విధానం, ప్రజల అభిప్రాయ సేకరణ, పారదర్శక సేవల అమలుపై మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డీఎల్‌డీఓలు, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డబ్ల్యూఎంఏ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్య నారాయణ, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లాలితాభాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సానుకూల అవగాహన పెంపొందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. పెన్షన్ పంపిణీకి సంబంధించిన విధానాలపై ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జిల్లాలోని 4 వేలకుపైగా పెన్షన్ పంపిణీ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వాటి ఫోటోలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని యంపిడిఓ లను ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నదని, ఇప్పటికే 49 శాఖల పనితీరుపై పర్సెప్షన్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 16 వేల మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెల రూ.98 కోట్ల మేర పెన్షన్లు అందజేస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా సుమారు



రూ.3500 కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తికి తావులేకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పెన్షన్ పంపిణీపై నిర్వహించే సర్వేల్లో "ఇంటి వద్దకే పెన్షన్ అందించారా?", "అధికారుల ప్రవర్తన ఎలా ఉంది?", "లంచం లేదా ఇతర డబ్బులు అడిగారా?" అనే మూడు కీలక ప్రశ్నలను అడుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పెన్షన్లను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇంటి వద్దనే, నిర్దేశిత 300 మీటర్ల పరిధిలో అందించాలని, ప్రతి పంపిణీకి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. పలువురిని ఒకేచోటకు పిలిచి పంపిణీ చేయడం వల్ల ప్రజల నుంచి ప్రతికూల స్పందన వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి స్థాయిలో, ప్రతి గురువారం చీఫ్ సెక్రటరీ స్థాయిలో పర్సెప్షన్ సమీక్షలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఫీడ్‌బ్యాక్‌ను రియల్ టైమ్‌లో పర్యవేక్షిస్తోందని, థర్డ్ పార్టీ బృందాలు కూడా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎటువంటి లంచాలు ఆశించకుండా పారదర్శకంగా సేవలు అందించాలని, అన్ని ప్రశ్నల్లో 100 శాతం సానుకూల ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. పెన్షన్‌లతో పాటు చెత్త సేకరణ, తాగునీటి నాణ్యత, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై కూడా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నట్లు తెలిపారు. వారానికి కనీసం రెండు సార్లు చెత్త సేకరణ జరుగుతోందా?, తాగునీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందా?, వీధి దీపాల నిర్వహణ సక్రమంగా ఉందా? వంటి ప్రశ్నలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. "ప్రభుత్వ ఉద్యోగులమై ప్రజల కోసం పని చేస్తున్నప్పుడు ప్రజల సంతృప్తి స్థాయి తగ్గిపోతే, వ్యవస్థలో ఎక్కడో లోపం ఉన్నట్టేనని... ఆ లోపాలను సరిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ పేర్కొన్నారు. పర్సెప్షన్ విధానాన్ని ఒత్తిడిగా కాకుండా ప్రజా సేవలను మెరుగుపరచుకునే అవకాశంగా భావించాలని అధికారులను సూచించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తత

## నకిలీ ఏపీకె ఫైల్స్, నిషేధిత లోన్ యాప్స్ పట్ల హెచ్చరిక.

## "అప్రమత్తతే సైబర్ నేరాలకు ఏకైక నివారణ....

## మీ సైబర్ భద్రత మా బాధ్యత...."

## జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్

**నంద్యాల క్రైం, మే 26(నంది పత్రిక):-** ఇటీవలి కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలందరూ సైబర్ భద్రత పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునిల్ షొరాణ్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నకిలీ ఏపీకె ఫైల్స్, అనధికార లోన్ యాప్స్, అధిక లాభాల ఆశ చూపించడం (వాట్సాప్ ,ఇంస్టాగ్రామ్) మరియు ఇతర డిజిటల్ మోసాల పట్ల కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడమైనది. నకిలీ ఏపీకె ఫైల్స్ (ఏపీకె ఫైల్స్ ) తీవ్ర ముప్పు... సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా ఆర్ టీ ఓ వ-చలనా, ఎస్ బి ఐ -రివార్డ్స్,యోనో -అప్డేట్ ,వెడ్డింగ్ ఇన్విటేషన్ లింకులు పంపిస్తారు జాగ్రత్త... ఈ లింకుల ద్వారా డౌన్‌లోడ్ అయ్యే .ఏపీకె ఫైల్స్ మీ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయితే, మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ఓటీపీ) లు మరియు వ్యక్తిగత డేటా మొత్తం సైబర్ ముఠాల చేతుల్లోకి వెళ్ళిపోతుంది. గూగుల్ ప్లే స్టోర్ (గూగుల్ ప్లే స్టోర్ ) లేదా ఆపిల్ యాప్ స్టోర్ (ఆపిల్ అప్ స్టోర్ ) మినహా, ఇతర మూలాల (అన్నోన్ సోర్సస్ ) నుండి ఎటువంటి యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు. నిషేధిత లోన్ యాప్స్ (ఫేక్ లోన్ అప్స్ ) ఊబిలో పడకండి. తక్కువ వడ్డీకే, ఎటువంటి పత్రాలు లేకుండా తక్షణమే లోన్ ఇస్తామంటూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలను నమ్మవద్దు. ఆర్‌బీఐ గుర్తింపు లేని నిషేధిత లోన్ యాప్స్ లు మీ ఫోన్‌లోని కాంటాక్ట్స్, గ్యాలరీ సమాచారాన్ని దొంగిలిస్తాయి. ఆ తర్వాత మీ నకిలీ ఫోటోలను సృష్టించి, మీ బంధువులకు పంపుతామని బెదిరిస్తూ భారీగా డబ్బులు వసూలు (బ్లాక్‌మెయిల్) చేస్తారు అప్రమత్తంగా ఉండండి. అత్యవసరమైతే కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలను మాత్రమే సంప్రదించండి. ప్రస్తుతం జరుగుతున్న ఇతర సైబర్ నేరాలు... డిజిటల్ అరెస్ట్ (డిజిటల్ అరెస్ట్ ) సిబిఐ (సిబిఐ ), ఈడీ (ఈడి), పోలీస్ లేదా కొరియర్ సంస్థల అధికారులమంటూ వీడియో కాల్స్ చేసి, మీ పైన కేసులు ఉన్నాయని మానసికంగా భయపెట్టి, లక్షలు వసూలు చేస్తారు. చట్టంలో ఎక్కడా 'డిజిటల్ అరెస్ట్' అనే విధానం లేదు. ఎవరైనా డిజిటల్ అరెస్ట్ మోసానికి గురి అయితే ముందుగా పోలీస్ సహాయం కొరకు 112,100 నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చు. ఇన్వెస్ట్‌మెంట్ టాస్క్ మోసాలు.. పార్ట్-టైమ్ జాబ్స్, యూట్యూబ్ వీడియోలకు లైక్ కొడితే డబ్బులు, క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల పేరుతో టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా లక్షల రూపాయలు దోచుకుంటున్నారు.

**జిల్లా పోలీస్ శాఖ ముఖ్య సూచనలు:** బ్యాంక్ అధికారులు, పోలీసులు ఎప్పుడూ ఫోన్ లలో మీ ఓటీపీ , ఎటిఎం పిన్, లేదా పాస్‌వర్డ్‌లను అడగరని గ్రహించండి. తెలియని వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్ (ముఖ్యంగా వాట్సాప్ లో) ఎత్తకండి. ఏదైనా లింక్ క్లిక్ చేసే ముందు అది నిజమైనదా కాదా అని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోండి. ఏవైనా సైబర్ మోసానికి గురైతే లేదా మీ చుట్టుపక్కల వారు సైబర్ మోసానికి గురైతే, మొదటి 24 గంటల (గోల్డెన్ ఓవర్) లోపు ఫిర్యాదు చేయండి. జాతీయ



సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కాల్ చేయండి లేదా వెబ్‌సైట్‌ను సందర్శించండి.లేదా మీ సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించండి.

## రమాదేవి కుటుంబానికి అండగా ఉంటాం



**కొత్తపల్లి – నంది పత్రిక :** ప్రమాదవశాత్తు మృతి చెందిన రమాదేవి కుటుంబానికి అండగా ఉంటామని వైఎస్సార్సీపీ యువనాయకుడు ఎక్కలదేవి చంద్రమౌళి అన్నారు. మంగళవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలోని రమాదేవి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 2 వ తేదిన రమాదేవి ఆటో ప్రమాదంలో మరణించిందన్నారు. దీంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. భవిష్యత్తులో పిల్లల చదువుక అయ్యే ఖర్చు చూసుకుంటామన్నారు. కుటుంబానికి ఎటువంటి ఇబ్బందిలేకుండా చూస్తామన్నారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట ఆయుష్మాన్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సలోమి, వైఎస్సార్సీపీ వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ), నాయకుడు జయరామ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ మద్దులేటి స్వామి వారి గోశాలకు ట్రాక్టర్ వరి గడ్డి ఉచితంగా అందజేత.



**బేతంచెర్ల మే26 ( నంది పత్రిక ).** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వారు నిర్వహిస్తున్న గోశాలకు ఒక ట్రాక్టర్ వరి గడ్డిని రంగస్వామి అనే పేరు గల శ్రీ మద్దులేటి స్వామి భక్తుడు, శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వారు నిర్వహిస్తున్న, గోశాలలోని పశువులకు వరి గడ్డిని, స్వామి వారి సేవలో భాగంగా మంగళవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ & దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు మాట్లాడుతూ గోమాతలకు పశు గ్రాసమంను ఉచితంగా అందజేసిన భక్తుడు రంగస్వామిని అభినందిస్తూ, శ్రీ స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు అవుతారని అన్నారు. వేద పండితులు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేసి,రంగ స్వామిని ఆశీర్వదించారు.

## ఇస్కఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ఇస్కఫ్ కర్నూలు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ రావు తెలిపారు. మంగళవారం బ్రహ్మారెడ్డి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇస్కఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బి సుంకన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగ శ్రీధర్ రావు మాట్లాడుతూ 1941 నుంచి ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ తో ఇస్కఫ్ సంఘం గత 81 సంవత్సరాల నుండి పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలకు వ్యతిరేకంగా శాంతి కొరకు ప్రజలను చైతన్యం చేస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఇస్కఫ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఇస్కఫ్ జిల్లా నూతన కమిటీ** జిల్లా అధ్యక్షులుగా బి.నాగరాజు ఉపాధ్యక్షులుగా ఏ మాధవ శేఖర్, ఈ నాగరాజు గౌడు డి గణేష్ కె, వి‌ఎంసి నాయుడు, నాగరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ మనోహర్ మాణిక్యం , జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుంకన్న, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్ నబి రసూల్ ,కొండప్ప, పి రామకృష్ణారెడ్డి, కే శ్రీనివాసులు, వి నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి పుల్లయ్య, జిల్లా గౌర సలహాదారులుగా సి రమేష్, జి నాగ శేషయ్య, నాగరాజు వీరుతోపాటు మరో 17 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా శ్రీధర్ రావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షామీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ మాజీ ఎంఎల్ఎ కోట్ల సుజాతమ్మ బేతంచెర్లకు రాక.



**బేతంచెర్ల మే26 ( నంది పత్రిక ).** గౌరవనీయులు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ రేపు అనగా 27-05-2026 బుధవారం బేతంచెర్లకు విచ్చేయుచున్నారు. బేతంచెర్ల మండలంలో వర్చువల్ పద్ధతిలో ( ఆన్ లైన్ ) 3 క్లస్టర్లలో మహానాడు కార్యక్రమం నిర్వహించ నున్నారు. మహానాడు కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన నున్నారు

**పర్యటన షెడ్యూలు**

క్లస్టర్ : 9, ఉదయం 9:30 నిమిషాలకు ( ఆర్ఎస్ రంగాపురం)

క్లస్టర్ : 8, ఉదయం 10: 30 నిమిషాలకు ( షాది ఖానా శ్రీనగర్ కాలనీ బేతంచెర్ల టౌన్)

క్లస్టర్ : 10, ఉదయం : 11:30 నిమిషాలకు ( తెలుగుదేశం పార్టీ కార్యాలయం బేతంచెర్ల టౌన్. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్,యూనిట్ బూత్ ఇంచార్జిలు, కె ఎస్ ఎస్, వివిధ కమిటీలలో పదవులు కలిగిన ప్రతి ఒక్కరు మహానాడు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని, మంగళవారం బేతంచెర్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వారు తెలియజేశారు.

## గణపతి సచ్చిదానంద స్వామీజీ 84వ పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాల నిర్వహణ




**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** మైసూరు అవధూత, దత్త పీఠాధిపతి పరమ పూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ 84వ పుట్టినరోజు సందర్భంగా కేసముద్రం దత్త హ్యూమన్ సర్వీస్, దత్త భక్తుల ఆధ్వర్యంలో అన్నదానము, మజ్జిగ వితరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్త భక్తులు మాట్లాడుతూ పూజ్యశ్రీ స్వామీజీ సామాజిక కార్యక్రమాలకు దత్త భక్తులు, దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మదూరి లింగమూర్తి, డాక్టర్ కటకం చంద్రశేఖర్, ఓలం గోవర్ధన్, వెలిశాల దయానంద, లేగల విజయభాస్కర్ రెడ్డి, కొప్పుల శంకర్, ఉప్పుల వంశీ కుమార్, శీలం శ్రీనివాస్, బోడ రాజ్ కుమార్, రాజు, వెంకటేశ్వర్లు, రావుల విశ్వేశ్వర్, శోభ తదితరులు పాల్గొన్నారు.

నంది పత్రిక



# బాల్య వివాహాలపై అవగాహన.




**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించు కొని మంగళవారం కేసముద్రం స్టేషన్ లోని అంగన్ వాడి కేంద్రంలో కిశోర బాలికలకు, చిన్నారుల తల్లులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఆర్.విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయవద్దని, బాల్య వివాహాలు చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే తమకు తెలియజేయాలని తెలిపారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ గురించి సైతం వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఈ.రాజమణి, ఎస్.రమాదేవి, జె.లలిత, జె.పుష్పలీల, ఎస్.స్వర్ణలత, ఎస్.సుజాత, ఎన్.రేణుక తో పాటు తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# మహిళా శక్తి భవనానికి శంకుస్థాపన.



**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** కేసముద్రం మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో మహిళా శక్తి భవనాన్ని సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి, ఎంపీఓ హరిష్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో మహిళా శక్తి కార్యాలయంను స్వయం సహాయక సంఘాల మహిళలు సమావేశాలు ఏర్పాటు చేసుకొని, శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళా శక్తి భవనాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి భవనానికి రూ.10 లక్షలు మంజూరు చేసిందని ఎంపీఓ తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తుందని, సెర్ఫ్ మహిళా శక్తి భవనాలు మంజూరు చేసి వారి సమస్యలు పరిష్కరించుకోవడంలో కార్యాలయాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల ఐలయ్య, వార్డు సభ్యులు బోనగిరి జ్యోతి, బండారు ప్రియాంక, సుధగాని మమత, కుండే బాల కుమార్, మంద ప్రవీణ్, వి.వో.ఎ శాగంటి శ్రీనివాస్, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు బండారు పద్మ, అరిగే శాంతమ్మ, నాయకులు సంకు శ్రీనివాస్ రెడ్డి, నూకల వెంకటేశ్వర్లు, బండారు గోపి, సత్యనారాయణ, బండారు బుచ్చి రాములు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రావిష్కరణ.



**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జూన్ 2, 3 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోడిశాల వెంకన్న తెలిపారు. మంగళవారం తాళ్లపూసపల్లి గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వీరయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. వీటిని కొని తినలేని పరిస్థితులలో పేదలు ఉన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, అరులైన వాళ్లందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, తునికాకు 50 ఆకుల కట్టకు ఆరు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీరుటి జలంధర్, జల్లే జయరాజ్, మాద శ్రీనివాస్, తులసిమొగ్గ రాజశేఖర్, వెంకన్న, జాన్పాటీ జ్యోతి, మయ్య అనూష, పొన్నాల జ్యోతి, గొడుగు మునిత, కల్పన, చిక్కుడు శ్రీనివాస్, పద్మ, బత్తుల లక్ష్మయ్య, తులసిమొగ్గ కవిత, మండల నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సి ప్లైన్ ట్రైల్ రన్ మాత్రమే చూశారు ప్రారంభోత్సవం కాదు . తెలుసుకొని మాట్లాడండి ఏస్ వి.మోహన్ రెడ్డి టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**కర్నూల్ ప్రతినిధి నంది పత్రిక** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు యస్ వి మోహన్ రెడ్డి ఇటీవల సీప్లైన్ గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కొన్ని అనుచితవ్యాఖ్యలు చేశారు . సీప్లైన్ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేవలం ట్రైలు మాత్రమే చూశారు తప్ప ప్రారంభోత్సవం చేయలేదని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు ఆది కృష్ణమ్మ తెలిపారు ఈ విషయమై వారు స్పందిస్తూ సీప్లైన్ భూభాగంపై కాక నీటి ప్రాంతంలో ఉపయోగించుకునే దానికి అవకాశం ఉంటుందని అలాగే దూర భారాన్ని కూడా తగ్గించే వీలు ఉంటుందని తెలియజేశారు 2017 లో నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం దురదృష్టవశాత్తు రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్ మోహన్ రెడ్డి దీనిని విస్మరించారని అయితే 2024లో తిరిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు విజయవాడ నుండి శ్రీశైలం కు ఈ సీప్లే న్ ట్రైలు చూశారని ఇది సక్సెస్ అయినందున రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు దీని ద్వారా ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తూనారని ఇది గమనించని ఎస్వీ మోహన్ రెడ్డి దీనిపై విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇటీవల వైయస్ జగన్మోహన్ రెడ్డి హత్యా రాజకీయాలను గురించి మాట్లాడుతూ తన తాత రాజా రెడ్డి ని హత్య చేసిన అంశం గురించి ప్రస్తావించగా రాజారెడ్డి చరిత్ర ఏమిటో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసుకునేలా చేసినారని వారి బాధితులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని ప్రజలు తెలుసుకునేలా చేసినందుకు జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసిన కృష్ణమ్మ, ఎస్వీ కుటుంబం అంటే జిల్లాలో మంచి పేరు ఉందని అయితే ఎస్వీ మోహన్ రెడ్డి తన కుటుంబ గౌరవాన్ని మంటగలిపేలా అనవసరమైన విమర్శలకు దిగి కుటుంబ గౌరవాన్ని పోగొట్టుకున్నారని ఎంతో హుందాగావ్యవహరించాల్సిన మీరు ఇలా జగన్ కోసం నిజానిజాలు తెలుసుకొని మాట్లాడవలసిన మీరు తప్పుడు ఆలోచనలతో ముఖ్యమంత్రి పై విమర్శలు చేయడం సమంజసం కాదని మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం చేసే మంచి పనులను సమర్థించి తప్రజలకు అవసరమైనటువంటి సమస్యల పైన సూచనలు ఇస్తే బాగుంటుందని ఈ సందర్భంలో తెలియజేశారు

# మే 27, 28 తేదీలలో జరగనున్న తెలుగుదేశం పార్టీ వర్చువల్ మహానాడు ను విజయవంతం చేయగలరు. పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ




**కర్నూల్ ప్రతినిధి నందిపత్రిక** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జన్మదినము మే 28న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహానాడునిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది అయితే గత కొన్ని నెలలుగా అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఏర్పడినటువంటి ఆర్థిక మరియు ఇంధనం ఇబ్బందుల కారణంగా నా దేశం నా బాధ్యత అనే నినాదంతో ఈ సంవత్సరము తెలుగుదేశంపార్టీ ,,మహానాడు కార్యక్రమం రాష్ట్రంలోని 1875 క్లస్టర్లలో వర్చువల్ గా మే 27,28 తేదీలలో నిర్వహించేందుకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మరియు పార్టీ పెద్దలు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలోని 73 క్లస్టర్లలో ఈ వర్చువల్ మహానాడు కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో సంబంధిత శాసనసభ్యులు ఇన్చార్జీలు ప్రజాప్రతినిధులు ఎవరి పరిపరిధిలో వారు ఈ మహానాడు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుంది కనుక కర్నూలు జిల్లాలోని 73 క్లస్టర్లలో నియోజకవర్గం వారిగా ఆలూరు 10 ఆదోని 10 మంత్రాలయం 10 కోడుమూరు 10 పత్తికొండ 10 ఎమ్మిగనూరు 11 కర్నూల్ 12 క్లస్టర్లలో మన ఇంటి ముంగిట జరుగు మహానాడు కార్యక్రమంనిర్వహించబడుతుంది ఈ కార్యక్రమమునకు సంబంధిత క్లస్టర్ ఇన్చార్జి తో పాటు యూనిట్ ఇన్చార్జి, బూత్ ఇన్చార్జీ లు క్లస్టర్ పరిధిలో ని మండల పట్టణ నగర వాటి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కమిటీసభ్యులు అలాగే గ్రామ కమిటీ ల నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రెండు రోజులపాటు జరిగే మహానాడు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాను ఈసారి జరగనున్న వర్చువల్ మహానాడు రికార్డ్ సృష్టించినున్నది అందువల్ల ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు అన్నింటిని ఎవరి పరిధిలో వారు చేసుకుని పార్టీ నిర్దేశించిన మేరకు కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరుచున్నాను ఈ కార్యక్రమానికి శ్రీ శక్తి నామకరణం చేసినందుకు పార్టీ అధినేత కి రె కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్






**నంద్యాల సిటీ బ్యూరో మే 26 ( నంది పత్రిక )** పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల మంత్రిగారి క్యాంపు కార్యాలయం నందు 37 మంది లబ్ధిదారులకు 16 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 37 మందికి వచ్చిన 16 లక్షల 4 వేల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నంద్యాల ట్రాఫిక్ పోలీసులకు ఎండ తీవ్రత కొరకు వేసవి కిట్లు పంపిణీ...

## నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్

**నంద్యాల క్రైం, మే 26(నంది పత్రిక):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతోంది.తీవ్రమైన ఎండ వేడిమిలోనూ రోడ్లపై నిలబడి విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణకై రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీష్ కుమార్ గుప్తా గారి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మంగళవారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులకు ఎండ వేడి నుండి కాపాడుకునేందుకు అవసరమైన రక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. ట్రాఫిక్ సిబ్బందికి కింది రక్షణ వస్తువులు అందించడం జరిగింది. యూవీ ప్రొటెక్షన్ గాగుల్స్ సూర్యుని హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి కళ్ళను కాపాడేందుకు... క్యాప్స్ తల మీద నేరుగా పడే ఎండ వేడిమిని నివారించేందుకు... వాటర్ బాటిల్స్ నిరంతరం నీళ్ళు తాగుతూ డీహైడ్రేషన్ను అడ్డుకునేందుకు... ఫేస్ మాస్కులు వాహనాల నుండి వెలువడే ధూళి, కాలుష్యం నుండి శ్వాసవ్యవస్థను రక్షించుకునేందుకు..ఈ సంధర్భంగా ఎస్పీ ట్రాఫిక్ సిబ్బంది సంక్షేమం గురించి ముందుగా తెలుసుకోవడంతో పాటు, నంద్యాల పట్టణ కేంద్రంలో వివిధ ప్రధాన కూడలలో వారు చేయుచున్న విధుల గురించి ఆరా తీయడం జరిగింది. తీవ్రమైన ఎండల్లోనూ ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య విషయంలో ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని అది సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది అనంతరం వారికి వేసవి రక్షణ కిట్లను అందజేస్తూ విధుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాటు నంద్యాల సబ్ డివిజన్ జావళి పాల్గొని సిబ్బందికి వస్తువులను అందజేస్తూ వారి సేవలను అభినందించారు.




# గంజాయి అనుమానిత ప్రాంతాల్లో పోలీసుల విస్తృత తనిఖీలు





**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ప్రత్యేక కూంబింగ్, తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం ఎస్సై కె.క్రాంతి కిరణ్, ఎస్.ఐ నరేష్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ "మ్యాక్స్", డాగ్ హ్యాండ్లర్ శివరాజ్, పోలీస్ సిబ్బంది కలిసి గ్రామ శివారు ప్రాంతాలు, చెట్ల పొదలు, నిర్మానుష్య ప్రదేశాలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, యువత గుమికూడే ప్రాంతాలు, గంజాయి సేవిస్తున్నట్లుగా ఉన్న అనుమానిత ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపీఎస్ మాట్లాడుతూ "గంజాయి వంటి మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయి. క్షణిక ఆనందం కోసం భవిష్యత్తును పాడు చేసుకోవద్దు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా ఉంచాలి. యువత చదువు, ఉద్యోగం, క్రీడలు, మంచి లక్ష్యాల వైపు అడుగులు వేయాలి. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే 8712656999 నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎస్సై క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కేసముద్రం పరిధిలో మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి సేవిస్తూ, విక్రయిస్తూ పట్టుబడిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కుటుంబ సభ్యుల ఆశలను నిలబెట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని, గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డాగ్ "మ్యాక్స్", డాగ్ హ్యాండ్లర్ శివరాజ్, కేసముద్రం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ అశోక్ను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలి.

## లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు.

## కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్



**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** జగిత్యాలలో కాంగ్రెస్ నేతల ధర్నా వద్ద ముందు రైతుల నుంచి వడ్లు, మొక్కజొన్నలు కొనండని సాదాసీదాగా తనకు తెలిసిన వ్యక్తులను అడిగినందుకు ఆర్టీసీ డ్రైవర్ అశోక్ను అన్యాయంగా ఉద్యోగం నుంచి తొలగించడాన్ని కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు కేసముద్రం మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి ఉపేందర్, మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వరాచారి, మండల కోశాధికారి వేముల సతీష్ రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ రైతులు అరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాలకు కొట్టుకుపోతుంటే, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం రవాణాను వేగవంతం చేయాలని కోరడం ఏ రకంగా నేరమవుతుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి ఉండే కనీస వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా కాలరాస్తూ, కాంగ్రెస్ ధర్నాను విమర్శించాడనే నెపంతో ఒక గరీబ్ కార్మికుడి పొట్ట కొట్టడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ధర్మపురి కాంగ్రెస్ నాయకుల కంప్లైంట్ ఆధారంగా జగిత్యాల ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇంత వేగంగా రిమూవల్ లెటర్ జారీ చేయడం వెనుక కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వం స్పష్టంగా కనిపిస్తుందని విమర్శించారు. రైతుల, కార్మికుల పక్షాన నిలబడేందుకు బిజెపి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన ఆర్టీసీ డ్రైవర్ అశోక్ను ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణమే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవేళ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించకపోతే బిజెపి ఆధ్వర్యంలో కార్మికులు, రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

# మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**కేసముద్రం, మే 26(నంది పత్రిక):** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మంగళవారం కేసముద్రం మున్సిపల్ పరిధిలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ-మెప్మా ఓంకారేశ్వర పట్టణ సమైక్య సర్వసభ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మా విభాగానికి సంబంధించిన ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారానికి పురపాలక సంస్థ ముందుంటుందని, మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలు, సబ్సిడీలు, అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళ సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాసరావు, కౌన్సిలర్స్ వేముల భారతి, కనుకుల సుభద్ర, డిఎంసి విజయ, అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి పూలమ్మ, కోశాధికారి శ్యామల, మున్సిపాలిటీ ఆర్పీలు, సమైక్య అధ్యక్షురాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





# చదువే ఆయుధంగా

**- షేక్. ఖాసీం వల్లి**

**-ఐదు సంవత్సరాలుగా గ్రంథాలయ సేవలో**

**కాశినాయన మే 26( నంది పత్రిక ):** సమాజ మార్పుకు విద్యనే శక్తి వంతమైన ఆయుధంగా భావించి గత 5 సంవత్సరాలనుండి నిరంతరంగా విద్య,గ్రంథాలయము ద్వారా తన కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతున్నారు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్. ఖాసీం వల్లి. "పేదవాడి బ్రహ్మాస్త్రం చదువు" అనే నినాదంతో ప్రతి అడుగు విద్యాసేవలో కొనసాగుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఖాసిం వల్లి.ప్రతి సంవత్సరం జరిగే వేసవి విజ్ఞాన శిబిరానికి వీధులలో తిరిగి సెల్ ఫోన్,టీవీ లతో వృధాగా కాలక్షేపం చేయకుండా పిల్లలను పోరుమామిళ్ల శాఖా గ్రంథాలయానికి వచ్చేలా చేసి వారితో కథల పుస్తకాలు,మహనీయుల జీవిత చరిత్రలు చదివిస్తూ,చదరంగం,క్విజ్ పోటీలు,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలైన వారికి తన సొంత డబ్బుతో బహుమతులు అందిస్తున్నారు. అంతేకాకుండా కొంతమంది దాతల సహకారంతో కూడా విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చుతున్నారు. పిల్లలు చిన్నతనం నుండే పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందుతాయని,ఈ నైతిక విలువలే పిల్లలు తమ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తాయంటున్నారు. ఇప్పటికీ పిల్లలు పుస్తకాల కంటే మొబైల్ ఫోన్లకు ఎక్కువ సమయం కేటాయిస్తున్న పరిస్థితుల్లో "చదవడం" అనే అలవాటును తిరిగి వారి జీవితాల్లోకి తీసుకురావడం అత్యవసరమైందని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయ అధికారి ఆఫ్రిది మాట్లాడుతూ... గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు కావని అవి వ్యక్తిత్వ వికాసానికి, ఆలోచన శక్తికి, సామాజిక బాధ్యతకు పునాది వంటివని అన్నారు.గత ఐదు ఏళ్లుగా పేద మరియు గ్రామీణ విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు, వివిధ అంశాలపై ప్రముఖులతో అవగాహన కార్యక్రమాలు అందిస్తూ పోరుమామిళ్ల గ్రంథాలయం తన ప్రత్యేకతను చాటుకుంటుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రభుత్వం ఈ సంవత్సరం కూడా ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు "వేసవి విజ్ఞాన శిబిరం" ప్రారంభించింది. ఈ వేసవి విజ్ఞాన శిబిరానికి విద్యార్థులు చాలామంది వస్తున్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న కథల పుస్తకాలు,జీవిత చరిత్రలు చదవడం, క్విజ్, జీకే లాంటి అంశాలలో చురుగ్గా పాల్గొని తమ సత్తా చాటుతున్నారు.

**గ్రంథాలయ పురోభివృద్ధిలో సహాయ సహకారాలు :-**

దాతల సహాయంతో లైబ్రరీకి పాత పుస్తకాలు అందించేలా చేయడం.

మేగ్ జైన్స్ సబ్ స్క్రిప్షన్ చేయించడం.

గ్రంథాలయంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు,పాఠకులను పాల్గొనేటట్లు చేయడం.

తద్వారా పాఠకుల సంఖ్య పెరగడానికై కృషి చేయడం.

పోరుమామిళ్ల గ్రంథాలయానికి దాతల సహకారంతో సుమారు 17000 విలువ చేసే కలర్ ప్రింటర్ అందించడం జరిగింది. ఈ కలర్ ప్రింటర్ ద్వారా నిరుద్యోగులు, పేద విద్యార్థులు,అవసరార్థులకు తోడ్పాటు అందించి గ్రంథాలయ సేవల్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేటట్లు చేయడం జరిగింది.



**జిల్లా పౌర గ్రంథాలయ సంస్థ ద్వారా బెస్ట్ సర్వీస్ టీచర్ అవార్డు-2023 కి ఎంపిక :** పోరుమామిళ్ల గ్రంథాలయానికి ఖాసిం వల్లి చేసిన సేవలను గుర్తించిన జిల్లా పౌర గ్రంథాలయ సంస్థ 2023 సంవత్సరం నవంబర్ 18న అప్పటి జిల్లా పౌర గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగాల ఉషారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి రాఘవరెడ్డి చేతులమీదుగా కడప కలెక్టరేట్ నందలి సభా భవన్ లో జిల్లా స్థాయిలో "బెస్ట్ సర్వీస్ టీచర్ అవార్డు" అందించి ఆయన సేవలకు ప్రతిగా ప్రశంసా పత్రం, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.

**ముగింపు :-** గ్రంథాలయం ఒక సమాజానికి జ్ఞాన దీపం. గ్రంథాలయ అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధి. గ్రంథాలయ అభివృద్ధికి మన వంతుగా ప్రతీ ఒక్కరం సహాయ సహకారాలు అందిస్తే, గ్రంథాలయం జ్ఞాన కేంద్రంగా రూపు దిద్దుకుంటుంది.



# "విలేకరులను నేను దూషించలేదు.. నాపై వచ్చిన ఆరోపణలు అసత్యం" కల్లూరు కృష్ణారెడ్డి



**పోరుమామిళ్ల మే 26 (నంది పత్రిక)** తాను ఏనాడూ విలేకరులను దూషించలేదని, తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని పోరుమామిళ్ల సహకార బ్యాంకు సొసైటీ చైర్మన్ కల్లూరు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.గత 30 సంవత్సరాలుగా పోరుమామిళ్ల మరియు పరిసర ప్రాంత ప్రజలకు తాను సుపరిచితుడినని తెలిపారు. ఇటీవల తనపై వచ్చిన కథనాల నేపథ్యంలో స్పందించిన ఆయన, దీయాల శీను అనే విలేకరిని తాను దూషించినట్లు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయడం బాధాకరమన్నారు.తనకు ఆ విలేకరితో ఎటువంటి వ్యక్తిగత విభేదాలు లేవని, కేవలం ప్రకటన (యాడ్) విషయంలో రూ.5,000 గురించి మాట్లాడగా, ఆయన రూ.15,000 డిమాండ్ చేయడంపై ప్రశ్నించానని తెలిపారు. అదే కారణంగా కక్షపూరితంగా తనపై తప్పుడు కేసు నమోదు చేసి తన ప్రతిష్టకు భంగం కలిగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికి తీసి, సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కల్లూరు కృష్ణారెడ్డి కోరారు.

# మహానంది మండలంలో జీలుగ విత్తనాల పంపిణీ



**మహానంది, మే 26 (నంది పత్రిక):-** మహానంది మండలంలో మంగళవారం నుంచి జీలుగ విత్తనాలు 50 శాతం సబ్సిడీకి పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. జీలుగలు కేజీ రూ.160 కాగా అందులో సబ్సిడీ పోగా రైతు కేజీకి రూ.80 చెల్లించవలసి ఉంటుందన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ లింక్ ఫోను నెంబర్తో సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. జీలుగ కావలసిన రైతులు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్ర వేయవలసి తీసుకోవాలన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రటరీ ముత్యాల ప్రసాదరావు




**పోరుమామిళ్ల, మే 26 (నంది పత్రిక):**పోరుమామిళ్ల మండలం టేకూరుపేట నందు ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని చుట్టుపక్కల గ్రామాలు కోరుతున్నారు. దాదాపు పోరుమామిళ్ళకు రావాలంటే ఏడు కిలోమీటర్లు దూరం అవుతుందని ఇక్కడికి వచ్చినా గాని రోజులు తరబడి వేచి ఉండాలని 16 గ్రామాలు కలిగిన టేకురుపేట సెంటర్ నందు ఆధార్ సెంటర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటూ మా దృష్టికి తీసుకురావడం జరిగినది. ఎండలకు సైతం అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నామని అందువలన టేకురుపేట నందు సచివాలయంలో ఒక ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధించిన అధికారులను కోరడమైనది అధికారులు వెంటనే పరిశీలించి ప్రజల కోరిక టేకూరుపేట సచివాలయం నందు ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయవలసిందిగా హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రజల తరఫున కోరడమైనది.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలి



**ప్రతి అర్హత కలిగిన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి అధికారులను ఆదేశించారు.విజయవాడ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించిన కార్యాచరణ, కాలపట్టిక, విధివిధానాలపై సమగ్ర సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి మాట్లాడుతూడ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాజకీయ పార్టీలతో సమన్వయం కీలకం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీఈఓలు, ఈఆర్ఓలు కాలానుగుణంగా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల ద్వారా ఎస్ఐఆర్‌కు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, విధానాలు, కాలపట్టికలు, కార్యాచరణపై రాజకీయ పార్టీలకు పూర్తి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశాలు నిర్వహించారని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం ముద్రణ, బీఎల్ఓ కిట్ల పంపిణీ ఈ-రోల్ ఫ్రీజ్ పూర్తయిన వెంటనే ఎన్యూమరేషన్ ఫార్ముల తయారీ చేపట్టాలని అధికారులకు సూచించామన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యాచరణ షెడ్యూల్ క్రింది విధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ప్రిపరేషన్, ట్రైనింగ్, ప్రింటింగ్ తదితర కార్యక్రమాలు జూన్ 5వ తేదీ నుండి జూన్ 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ చేపట్టే "హౌస్ టు హౌస్ వెరిఫికేషన్" కార్యక్రమం జూన్ 15వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు కొనసాగుతుందని చెప్పారు. పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియ జూలై 14న పూర్తి చేయనున్నట్లు



తెలిపారు. డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను జూలై 21న ప్రచురించనున్నట్లు వెల్లడించారు. జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ స్వీకరణ జరుగుతుందని, వాటి పరిష్కార ప్రక్రియ జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను సెప్టెంబర్ 22న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఎన్నికల అధికారులు కర్నూలు- మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్,కోడుమూరు - ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ- ఆర్డీవో చిన్న ఓబులేసు, ఆలూరు -హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డీసీ రామసుబ్బయ్య, మంత్రాలయం- ఎస్డీసీ అనురాధ, ఆదోని & ఎమ్మిగనూరు ఇన్‌చార్జ్ ఆర్డీవో మధుసూదన్, ఎలక్షన్స్ సెల్ సూపరింటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం శ్రేయస్కరం



**వెలుగోడు, మే 26 (నంది పత్రిక):** వెలుగోడు మండలం బోయరేవుల మరియు వేల్పనూరు గ్రామాలలో మంగళవారం రైతులకు భూసార పరీక్ష పై అవగాహన కార్యక్రమం జరిగింది.వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి ఆధ్వర్యంలో కెవికె యాగంటిపల్లె నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్ రమణయ్య, డాక్టర్ సుధాకర్ రైతులకు పలు ముఖ్య సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించడం వలన సారవంతమైన భూమి శక్తి క్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులను వినియోగిస్తే ఖర్చులు తగ్గడంతో పాటు పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని వివరించారు.అలాగే పిఎండీఎస్ కిట్స్ మరియు జీలుగ వంటి పచ్చిరొట్ట పెంచడం వల్ల భూసారం పెరిగి మెరుగుపడుతుందని, దీనివల్ల సుమారు 30 శాతం వరకు రసాయన వినియోగాన్ని తగ్గించవచ్చు. రైతులు తప్పనిసరిగా తమ పొలాల భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కెవికె లో భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారని, పిఎండిఎస్ కిట్స్ కూడా అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. అదేవిధంగా సల్ఫర్ అధికంగా ఉన్న ఫార్మాసిటీని మితిమీరిన స్థాయిలో వినియోగించడం వలన వేరు కుళ్ళు తెగులు వచ్చే ప్రమాదం ఉందని, అందువల్ల సల్ఫర్ కలిగిన మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026

**నంద్యాల ప్రతినిధి. మే 26. (నంది పత్రిక ):**ఎడ్యుస్కిల్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్ 2026, మలేషియాలో జరిగింది. ఈ సమ్మిట్‌లో వివిధ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాల నుండి విద్యా రంగ నాయకులు, విద్యావేత్తలు, ఆవిష్కర్తలు మరియు అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రపంచ విద్యా సహకారం, వినూత్న బోధనా పద్ధతులు,బహుళ సాంస్కృతిక విద్య, మరియు సాంకేతికత ఆధారిత ప్రపంచంలో ఉన్నత విద్య యొక్క భవిష్యత్తు వంటి అంశాలపై ఈ సమ్మిట్ దృష్టి సారించింది.విద్యా రంగంలో ఆయన చేసిన అద్భుతమైన కృషి మరియు అత్యుత్తమ పనితీరుకు గాను, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకట సుబ్రమణ్యం ప్రతిష్టాత్మకమైన "గ్లోబల్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషనల్ లీడర్‌షిప్" అవార్డును అందుకోవడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణం అన్నారు.ఈ అవార్డు, విద్యా నైపుణ్యం, ఆవిష్కరణలు మరియు నాణ్యమైన విద్య పట్ల ఆ సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.ఈ సమ్మిట్‌లో ప్రముఖ అంతర్జాతీయ ప్రతినిధులు మరియు విద్యా నిపుణులచే అనేక కీలకోపన్యాసాలు జరిగాయి.ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని గ్లోబల్ ఇన్నోవేషన్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ రిషి జైన్, భారతదేశం-థాయ్‌లాండ్ విద్యా భాగస్వామ్యం యొక్క భవిష్యత్తు మరియు ప్రపంచ ఇంటర్న్‌షిప్ అవకాశాలపై కీలకోపన్యాసం చేశారు. ధురకిజ్ పండిట్ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అతిత్ కోయిరాలా, పాఠశాల మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులకు క్రాస్-కల్చరల్ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. బ్యాంకాక్ విశ్వవిద్యాలయం యాక్టింగ్ డీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ దువాంగ్‌థిడా నంతపిరత్, ఆచరణాత్మక ప్రపంచ విద్య మరియు భారతదేశం, థాయిలాండ్ మధ్య విద్యా సహకారం గురించి చర్చించారు. సియామ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ యింగ్ సావెంగ్, ఉన్నత విద్యా వ్యవస్థలను బలోపేతం చేయడంలో అంతర్జాతీయ విద్యా విధానాల పాత్ర గురించి ప్రసంగించారు.ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనాకు చెందిన నిపుణులు నిర్వహించిన మరో ముఖ్యమైన సెషన్, ఏ× మరియు ఫిన్‌టెక్‌లో డిజైన్ థింకింగ్ అంశాలు" అనే అంశంపై దృష్టి సారించింది.విద్య మరియు పరిశ్రమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆవిష్కరణలు మరియు సృజనాత్మక సమస్య-పరిష్కారం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ఇది హైలైట్ చేసింది. భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ఆధునిక విద్య తప్పనిసరిగా సాంకేతికత, పరిశోధన, పరిశ్రమల సహకారం మరియు ప్రపంచ అనుభవాన్ని ఏకీకృతం చేయాలని ఈ చర్చలు నొక్కిచెప్పాయి.ఈ సదస్సు నెట్‌వర్కింగ్, అంతర్జాతీయ సహకారం మరియు వినూత్న విద్యా ఆలోచనల మార్పిడికి ఒక అద్భుతమైన వేదికను అందించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అనుసంధానించబడిన మరియు విద్యార్థి-కేంద్రీకృత అభ్యాస విధానాలను అవలంబించడానికి సంస్థలను ప్రోత్సహించింది. డాక్టర్ ఎం. వెంకట సుబ్రహ్మణ్యం గారికి లభించిన ఈ గుర్తింపు, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు గర్వకారణం అవ్వడమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత విద్యారంగంలో దాని పెరుగుతున్న ఖ్యాతిని కూడా చాటింది.ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న పట్టభద్రులను తయారుచేయాలంటే విద్యారంగ భవిష్యత్తుఆవిష్కరణ,

అంతర్జాతీయ సహకారం, సాంకేతిక పురోగతి, మరియు విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందనే బలమైన సందేశంతో ఈ కార్యక్రమం ముగిసింది.



# నందవరం ఆలయ అభివృద్ధికి రూ.25,116 విరాళం



**బనగానపల్లె, మే 26 నందిపత్రిక** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళం అందజేశారు.కడప జిల్లా రాజుపాలెం మండలం గోపల్లె గ్రామానికి చెందిన యర్రబండి రామసుబ్బారెడ్డి, రాజేశ్వరమ్మ దంపతుల కుమారుడు సుదర్శన్ రెడ్డి వారి ధర్మపత్ని హిమబిందు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.25,116/- నగదును విరాళంగా అందించారు.ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు.అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, వారి పేర ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## “2027 నాటికి పశ్చిమగోదావరి జిల్లాను సంపూర్ణ అక్షరాస్యతా జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వంద శాతం అక్షరాస్యత సాధించాలి”

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం బ్యూరో చీఫ్ మే 26నంది పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం రెండో దశ అమలుకు సంబంధించి మంగళవారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా స్థాయి కన్వెర్జెన్సీ సమావేశం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించడం జరిగింది. వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యక్రమ అమలు విధానం, లక్ష్యాలు, శిక్షణా షెడ్యూల్, అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్స్ వాలంటీర్ టీచర్ల అనుసంధాన ప్రక్రియ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో 202627 సంవత్సరానికి సంబంధించి మొత్తం 1,05,561 మంది నిరక్షరాస్యులను సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ సంవత్సరం 52,781 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. మిగిలిన 52,780 మందికి వచ్చే ఏడాది అక్షరాస్యత కల్పించి 2027 నాటికి జిల్లాను సంపూర్ణ అక్షరాస్య జిల్లాగా నిలపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరక్షరాస్యులను పూర్తిస్థాయిలో గుర్తించి, వారందరికీ అక్షరాస్యత అందించేందుకు సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కార్యక్రమం కేవలం చదవడం, రాయడం నేర్పించడం మాత్రమే కాకుండా, సమాజంలో ఆత్మవిశ్వాసం పెంపొందించే ఉద్యమంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్షరాంధ్ర రెండో దశ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ప్రతి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అక్షరాంధ్ర యాప్ ద్వారా లెర్నర్లు మరియు వాలంటీర్ టీచర్లను అనుసంధానం చేసే ప్రక్రియను మే 28 నుండి ప్రారంభించి వచ్చే నెల 20వ తేదీలోపు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, స్వర్ణగ్రామ సిబ్బంది, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు, స్వర్ణవార్డు సిబ్బంది సమన్వయంతో ఈ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిరక్షరాస్యుడిని యాప్‌లో నమోదు చేయడమే కాకుండా, వారికి బోధించేందుకు తగిన వాలంటీర్లను సమర్ధవంతంగా అనుసంధానం చేయాలని సూచించారు. వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఏడాది మొదటి విడతలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో 26,313 మంది నిరక్షరాస్య డ్వాక్రా మహిళలను గుర్తించామని తెలిపారు. అలాగే డ్వామా ద్వారా ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న 19,920 మంది నిరక్షరాస్య పురుషులను గుర్తించినట్లు వెల్లడించారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలకు చెందిన 6,548 మంది మహిళలకు అక్షరాస్యత కల్పించాల్సి ఉందన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన శిక్షణా షెడ్యూల్‌ను ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసిందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం జూన్ 23న నిర్వహించబడుతుందని, అనంతరం జూన్ 30న జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. అలాగే జూలై 1 నుండి జూలై 20



వరకు మండల స్థాయిలో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. జూలై 21 నుండి జిల్లావ్యాప్తంగా అక్షరాంధ్ర తరగతులు ప్రారంభించి 2027 మార్చి 15 వరకు నిరంతరంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం మార్చి నెల చివరలో ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్ష నిర్వహించి అభ్యాసకుల అక్షరాస్యత స్థాయిని అంచనా వేయనున్నట్లు తెలియజేశారు. అక్షరాస్యత సాధనలో పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని5 జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో వయోజన విద్యాశాఖ నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ, జెడ్పి సీఈవో పి. జగదాంబ, డిఆర్డిఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, డ్వామా పి.డి కె.సి.హెచ్.అప్పారావు, సిపిఓ శివ పార్వతి, డిపిఓ వై.దోసిరెడ్డి, ఐసిడిఎస్ పిడి డి.శ్రీలక్ష్మి, మెప్మా పీడీ హెప్సిబా, డీఈవో ఇ.నారాయణ పాల్గొన్నారు.

## రాయలసీమ గుండె చప్పుడు - సిద్ధేశ్వరం అలుగు

### సిద్దేశ్వరం అలుగు శంకుస్థాపనకు 10 ఏళ్ళు
### 31న నంద్యాలలో మహాసభ అందరు ఆహ్వానితులే

**కోవెలకుంట్ల మే 26నందిపత్రిక** రాయలసీమ నీటి హక్కుల సాధనలో చారిత్రాత్మక మైలురాయిగా నిలిచిన సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపనకు 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 31న నిర్వహిస్తున్న మహాసభకు రాయలసీమ అభిమానులందరు తరలిరావలెనని రాయలసీమ సాగునీటి సాధన సమితి పిలుపునిచ్చింది ఈ సమావేశాన్ని విజయవంతం చేసి సీమ ఆత్మగౌరవం కోసం, నీటి హక్కుల కోసం, పాలన, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం దశాబ్ద కాలంగా సాగుతున్న ప్రజా ఉద్యమాన్ని బలపరచాలని వారు కోరారు మహాసభ ఏ ఎస్ ఆర్ కళ్యాణ మండపం, దావోలు మెట్ట, జాతీయ రహదారి పక్కన, నంద్యాలలో ఆదివారం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా వడ్డె శోభానీద్రీశ్వర రావు , కన్వీనర్, ఏ పి రైతు సంఘాల సమన్వయ సమితి జస్టిస్ గోపాల గౌడ , విశ్రాంత సుప్రీం కోర్టు న్యాయ మూర్తి, ఝూన్సి, అధ్యక్షులు, ఏ పి రైతు కూలి సంఘం,ప్రొఫెసర్ వెంకటేష్, హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం మొదలగు వారు హాజరుకానున్నట్లు రాయలసీమ సాగునీటి సాధన సమితి సభ్యులు తెలిపారు.

## నెమళ్ళకుంటలో సంచార వైద్య చికిత్స



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 26:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నెమళ్ళకుంట గిరిజన గూడెంలో మంగళవారం సంచార వైద్య చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. మహిళా వైద్యాధికారి హేమంతా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన కల్పించారు. బాలికలకు కౌమార దశ నుండి టీకాలు ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధి రాకుండా కట్టడి చేసే పరిస్థితి ఉందన్నారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు ఉచితంగా వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేయించాలని వైద్యాధికారి హేమంతా విజ్ఞప్తి చేశారు

# పాలకుల నిర్దేశాలే న్యాయ నిర్ణయాలా?

‘న్యాయవ్యవస్థ విశ్వసనీయత కోల్పోతే ఇక మిగిలేదేమీ ఉండదు. స్వతంత్ర న్యాయవ్యవస్థ రాజ్యాంగ జీవ లక్షణం. అది లేకపోతే.. న్యాయమూర్తులు ఉంటారు, కోర్టులు ఉంటాయి, తీర్పులు ఉంటాయి. అయితే వాటి హృదయమూ, ఆత్మ కనుమరుగైపోతాయి’ అని జస్టిస్ ఉజ్జ్వల్ భుయాన్ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి) అన్నారు. ఇటీవల పుణేలో వెలువరించిన ఒక స్మారకోపన్యాసంలో కేంద్ర ప్రభుత్వ అభీష్టం మేరకే ఒక హైకోర్టు న్యాయమూర్తిని బదిలీ చేస్తున్నామని కొలీజియం స్వయంగా తన మినిట్స్‌లో రికార్డు చేసిందని కూడా ఆయన వెల్లడించారు. రాజ్యాంగానికి నిబద్ధమై స్వతంత్రంగా వ్యవహరించాల్సిన న్యాయవ్యవస్థ ప్రభుత్వ ఒత్తిడికి లోనవుతూ పనిచేస్తోందని అనడానికి అది ఒక స్పష్టమైన నిదర్శనం. ‘న్యాయవ్యవస్థ పార్టీ రాజకీయాలకు దూరంగా, దృఢ చిత్తంతో వ్యవహరించాలి. ప్రభుత్వంలో మార్పులకూ, న్యాయవ్యవస్థకూ ఏ మాత్రం సంబంధం ఉండకూడదు. అది అందరి పట్లా సదుద్దేశం, సానుభూతితో వ్యవహరించాలి కాని ఎవరి పక్షానా కొమ్ముకాయకూడదు’ అని సుప్రీంకోర్టు ప్రారంభ సమావేశంలో తొలి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హరిలాల్ జె కానియా ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయాయి. అది ఎలా అమలువుతుందని సమీక్షించుకుంటే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రమాణాలు సమున్నతమయ్యాయా లేక దిగజారిపోయాయా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. నిజానికి మన రిపబ్లిక్ చరిత్రలో మొదటి పాతికేళ్లవరకు న్యాయవ్యవస్థ తన ఉనికిని కాపాడుకునేందుకు, ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పరిధిని నిర్ణయించడంలో తన వంతు బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించింది. ముఖ్యంగా అధికరణలు 14, 15, 19, 31లను సుప్రీంకోర్టు నిర్వచించింది. ప్రాథమిక హక్కులను మార్చేందుకు ఏ మాత్రం వీలు లేదని 1967లో గోలక్‌నాథ్ కేసులో స్పష్టం చేస్తే, రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంట్‌కు లేదని 1973లో కేశవానంద భారతి కేసులో మరింత తేటతెల్లం చేసింది. 1971లో అఖండమైన మెజారిటీతో అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ న్యాయవ్యవస్థతో చెలగాటమాడారు. ఆమె చర్యలకు వత్తాసు పలికిన న్యాయవ్యవస్థ పతనానికి పరాకాష్ఠ ఏడీఎం జబల్పూర్ కేసు. వేలాది రాజకీయ ప్రత్యర్థులను, జర్నలిస్టులను అరెస్టు చేసినప్పుడు ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చా అని అడిగితే సుప్రీంకోర్టు అయిదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం అత్యంత దుర్మార్గమైన తీర్పు వెలువరించింది. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలకు ఆర్టికల్ 21 క్రింద జీవించే హక్కే లేదని ఆ ధర్మాసనంలోని నలుగురు న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏఎన్ రే, జస్టిస్ పి.భగవతి, జస్టిస్ ఎంహెచ్ బేగ్, జస్టిస్ వై.వి.చంద్రచూడ్ (రెండేళ్ల క్రితం సీజేఐగా రిటైరైన డివై చంద్రచూడ్ తండ్రి) ఏకగ్రీవంగా తీర్పునిచ్చారు. ‘ఎమర్జెన్సీ పేరిట కాల్చి చంపినా అడగకూడదంటారా?’ అని ఈ కేసులో నిరసన తీర్పు చెప్పిన ఏకైక న్యాయమూర్తి జస్టిస్ ఖన్నా ప్రశ్నించినప్పుడు ‘మిలార్డ్, చట్టం అదే చెబుతున్నది’ అని నాటి అటార్నీ జనరల్ జవాబిచ్చారట! న్యాయవ్యవస్థ చరిత్రలో చీకటి రోజులు అనదగిన ఎమర్జెన్సీ తర్వాత సుప్రీంకోర్టు ఎన్నో ఆత్మవిమర్శలు చేసుకుంది. ఎన్నో దిద్దుబాటు చర్యలను తీసుకుంది. ఎమర్జెన్సీ వైఫల్యాలనుంచి ప్రజల దృష్టి మళ్లిస్తూ రాజ్యాంగమే సుప్రీం అని ప్రకటించింది. అనేక ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాలకు అవకాశం కల్పించింది. జైలులో విచారణ లేకుండా కునారిల్లుతున్న వేలాది ఖైదీలను విడుదల చేసింది. కట్టుబానిసలను విముక్తి చేసింది. న్యాయవ్యవస్థలో నియమాకాలకు కొలీజియం పద్ధతిని ప్రవేశపెట్టింది. ముఖ్యంగా ప్రజల హక్కులను, పర్యావరణాన్ని, పనిచేసే మహిళల ప్రయోజనాలను పరిరక్షించింది. రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా గద్దె దించడాన్ని అడ్డుకున్నది. చట్టసభల్లోనే ప్రభుత్వాలు మెజారిటీని నిరూపించుకోవాలని నిర్దేశించింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ప్రయోజనాలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులెన్నో. ఒక దశలో న్యాయవ్యవస్థ క్రియాశీలత అబ్బురపరిచేలా కనపడింది. ఇవాళ ఎమర్జెన్సీ రోజులు లేకపోవచ్చు. కాని న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయి. జస్టిస్ ఉజ్వల్ భుయాన్ లాంటి న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ స్వతంత్రతలో ఎవరూ చొరబడకుండా చూసుకోవాల్సిన అవసరం ఉన్నదని, న్యాయమూర్తుల రాజకీయ, సైద్ధాంతిక అభిప్రాయాలు బెంచ్‌లో నిర్ణయాలను ప్రభావితం చేయకూడదని అన్నారంటే తరిచి చూసుకోవాల్సిన అవసరం ఉన్నది. న్యాయమూర్తులు బయటి నుంచి వచ్చే ఒత్తిళ్లకు ప్రభావితం కాకూడదని, తమకొచ్చే ఆదాయంతో తృప్తిగా జీవించలేని న్యాయమూర్తులను వ్యవస్థనుంచే తొలగించాలని మరో ప్రస్తుత సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఒక కళంకిత న్యాయమూర్తి వ్యవస్థకే మచ్చలాంటి వాడని ఆమె వ్యాఖ్యానించారు. ‘నిష్పాక్షికత న్యాయవ్యవస్థ ఆత్మ, స్వతంత్రత న్యాయవ్యవస్థ నరాల్లో ప్రవహించే రక్తం’ అని ఒడిషా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ అన్నారు. ఆయన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నప్పుడు రాజధానిలో జరిగిన అల్లర్లపై పోలీసులను నిశితంగా ప్రశ్నించారు. దీంతో రాత్రికి రాత్రే ఆయనను మరో హైకోర్టుకు బదిలీ చేశారు. అసలు న్యాయమూర్తులే న్యాయవ్యవస్థ గురించి వ్యాఖ్యానించాల్సిన అవసరం ఎందుకు వస్తోంది? సామాన్య ప్రజలకు న్యాయం చేయాల్సిన, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన సర్వోన్నత న్యాయస్థానం సంపన్నవర్గాలకు, ప్రభుత్వ ప్రయోజనాలకు, రాజకీయ నాయకులకు మాత్రమే అధికంగా ప్రతిస్పందిస్తోందని, పలుకుబడిగల వారికే వేగంగా తీర్పులు వస్తున్నాయని ఎందుకు విమర్శలు చెలరేగుతున్నాయి? ఒక కేసు ఫలానా బెంచి వద్దకు వెళితే ఫలానా నిర్ణయం వస్తుందని చెప్పగలిగే పరిస్థితి ఎందుకు వస్తోంది? ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా న్యాయవ్యవస్థపై రాజకీయ ప్రభావం, దళారీల పాత్రపై అత్యధికంగా చర్చ జరుగుతోంది. దేశం ఒక నియంతృత్వ రాజ్యంగా మారిపోతోందని, రాజకీయంగా సున్నితమైన కేసుల్లో న్యాయం కొరవడిందని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దుశ్యంత్ దవే మాటలు కొట్టివేయవలసినవి కాదు. రాజకీయంగా సున్నితమైన కేసులను కొన్ని బెంచ్‌లకు కేటాయించడం, రిటైర్ అయిన తర్వాత లభించే పదవుల కోసం న్యాయమూర్తులు అర్రులు చాచడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ఎన్నికల కమిషన్ లాంటి వ్యవస్థలు బలహీనపడిపోయినా సుప్రీం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. కొలీజియంలో చర్చించే న్యాయమూర్తుల నియామకాలు, వారి బదిలీలు గతంలో ఎన్నడు లేనంతగా ప్రశ్నార్థకమవుతున్నాయి. న్యాయమూర్తులు ఉన్నత ప్రమాణాలు పాటించాలని, తమ ప్రవర్తన, తాము చేసే ప్రతి చర్య ప్రజల విశ్వాసం చూరగొనేలా ఉండాలని సుప్రీంకోర్టు 1997లో న్యాయవ్యవస్థలో విలువల గురించి ప్రకటించింది. అయితే ఇటీవలి కాలంలో ప్రధాన న్యాయమూర్తి, పలువురు న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది ప్రైవేట్ విమానాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పలు నగరాలకు పర్యటించడాన్ని ‘కాంపైన్ ఫర్ జ్యుడిషియల్ అకౌంటబిలిటీ, రిఫార్మ్స్’ అనే సంస్థ తీవ్రంగా విమర్శించింది. ఇది న్యాయవ్యవస్థ నైతిక ప్రమాణాలను ప్రశ్నార్థకం చేస్తోందని విమర్శించింది. ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి నివాసంలో భారీ ఎత్తున నోట్ల కట్టలు దొరకడం, దానిపై ఎలాంటి చర్యలు లేకపోవడం ఇలాంటి విమర్శలకు మరింత తావిస్తోంది. సమాజం, ముఖ్యంగా యువత ఈ పరిణామాలను గమనిస్తూనే ఉన్నది. ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తమను బొద్దింకలతో పోలుస్తూ చేసిన వ్యాఖ్యలకు యువత అందుకే తీవ్రంగా ప్రతిస్పందించింది. ఎలాంటి పనీపాటలేని, ఉద్యోగం రాని యువత బొద్దింకల్లా తయారైందని, వారిలో కొందరు మీడియాలోను, మరికొందరు సోషల్ మీడియాలోనూ, ఆర్టీఐ కార్యకర్తలు, ఇతర కార్యకర్తలుగా తయారయ్యారని, వారు ప్రతి ఒక్కరిపై దాడి చేస్తున్నారని ఆయన ఒక కేసు విచారణ సందర్భంగా విమర్శించారు. తనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఒక న్యాయవాది దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించే సందర్భంగా తాను ఈ వ్యాఖ్యలు చేశానని, యువతను విమర్శించలేదని సూర్యకాంత్ వివరణ ఇచ్చినప్పటికీ ఆయన ఏమన్నారో అప్పటికే వైరల్ కావడంతో ప్రజలు ఆ వివరణను పట్టించుకునే స్థితి దాటిపోయింది. జస్టిస్ సూర్యకాంత్ ఆ వ్యాఖ్యలు చేసిన తర్వాత ‘కాక్రోచ్ జనతా పార్టీ’ పేరిట ఒక యువకుడు సోషల్ మీడియాలో అకౌంట్ ఏర్పర్చుకున్నారు. కోట్లాది యువజనులు దానికి స్పందించారు, ఇంకా స్పందిస్తున్నారు. నిరుద్యోగం, పెట్రోల్ ధరల పెంపు, అవినీతి, కుంభకోణాలకు వ్యతిరేకంగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం మొదలు పెట్టారు. ‘అవును మేము బొద్దింకలమే’ అని యువతీ యువకులు విపరీతంగా స్పందిస్తున్నారు. అసలు వ్యాఖ్యలు చేసింది జస్టిస్ సూర్యకాంత్ అయితే ప్రజలు ప్రభుత్వంపై ఎందుకు విమర్శలు గుప్పిస్తున్నారు? అంటే ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వమూ, న్యాయవ్యవస్థ వేరు వేరు కాదని వారు భావిస్తున్నారా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వానికీ, న్యాయవ్యవస్థకూ మధ్య సరిహద్దులు చెరిగిపోతే మన ప్రజాస్వామ్య వ్యవస్థకు అంతకు మించి వాటిల్లే ప్రమాదం మరేముంటుంది? ఈ పరిస్థితి నుంచి న్యాయవ్యవస్థే తనను తాను కాపాడుకోవాల్సి ఉన్నది. లేకపోతే బొద్దింకలే న్యాయనిర్ణేతలయ్యే ఆవశ్యకత ఏర్పడుతుంది.

## ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ





**ఆళ్లగడ్డప్రతినిధి మే26 నంది పత్రిక** నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు వరం లాంటిదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితుల కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం రూ.31,06,730 విలువైన చెక్కులను పలువురు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేయడం హర్షణీయమన్నారు. ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చినా ప్రభుత్వం, తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా కృషి చేస్తున్నామనీ ఆమె తెలిపారు. అనంతరం బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీయే ఖర్చు రూ.18 లక్షలు, జీతం రూ.28 వేలు... యువకుడి కష్టాలు వైరల్!

మా అబ్బాయి భవిష్యత్తు కోసం ఆస్తులమ్మి, అప్పులు చేసి రూ. 18 లక్షలతో ఎంబీఏ చదివించాం. కానీ ఇప్పుడు వాడికి వచ్చే జీతం నెలకు కేవలం రూ. 28 వేలు మాత్రమే.“.. ఇదీ సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్న ఓ తండ్రి ఆవేదన. ఈ ఒక్క పోస్ట్, దేశంలో ఉన్నత విద్యకు అవుతున్న ఖర్చుకు, ఉద్యోగాల్లో లభించే రాబడికి మధ్య ఉన్న భారీ వ్యత్యాసంపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. పంక్స్ అరోరా అనే ఎక్స్ (ట్విట్టర్) యూజర్ షేర్ చేసిన ఈ కథనం ప్రకారం, ఓ మధ్యతరగతి కుటుంబం తమ కొడుకును ఎంతో కష్టపడి ప్రైవేట్ కాలేజీలో ఎంబీఏ చదివించింది. చదువు పూర్తయ్యాక మరో నగరంలో ఉద్యోగంలో చేరిన ఆ యువకుడికి అద్దె, ఇతర ఖర్చులు పోను చేతిలో ఏమీ మిగలని దుస్థితి.

ఇదే సమయంలో, విద్యార్థుల నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేసిన ఆ కాలేజీ యజమాని మాత్రం ఫార్చ్యూనర్ కారు నుంచి బీఎండబ్ల్యూ కారుకు మారారని ఆ పోస్ట్ లో పేర్కొనడం గమనార్హం. ఈ పోస్ట్ కు నెటిజన్ల నుంచి ఊహించని స్పందన వస్తోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com